

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 18, జూలై 2024 | 16 పేజీలు


## జిల్లాలో లక్ష రుణమాఫీ పొందు లబ్ధిదారులు 22,061

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నేడు రైతు వేదికల వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రైతులతో సంబరాలు

*హన్మకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :*

గురువారం లక్ష రూపాయల వరకు మొదటి విడతలో రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో వరంగల్ జిల్లాలోని 13 మండలాల రైతు వేదికల వద్ద 18వ తేదీన సాయంత్రం 4 గంటలలోపు రైతుల రుణ ఖాతాల్లో సొమ్ము జమ చేస్తూ అదే రోజు రైతు వేదికల్లో సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో రైతు



16 పేజీలో

## ఆపద్బాంధవుడైన అప్పయ్య



16 పేజీలో

కాలినడకన పెనుగోలు గ్రామానికి డిఎంహెచ్ఓ

16కిలోమీటర్లు నడిచి వైద్యపరిక్షలు

గ్రామంలో రాత్రిబస

అప్పయ్య సేవలతో అదుపులోకి వచ్చిన మలేరియా

*ములుగు జిల్లా ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుట్టలపై ఉన్న పెనుగోలు గ్రామానికి ములుగు జిల్లా డిఎం అండ్‌హెచ్ఓ డా. అల్లెం

## పల్లెల్లో రుణమాఫీ పండుగ



16 పేజీలో

అన్నదాతల్లో హర్షాతిరేకాలు

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహన సమావేశాలు

**నేడే రైతుల ఖాతాల్లోకి రూ.లక్ష జమ**

*హన్మకొండ బ్యూరో-ప్రభాతవార్త:*

ఓరుగల్లు వేదికగా రైతు భరోసా భారీ బహిరంగ సభలో అన్నదాతలకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది, ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కర్షకుల కన్నీళ్లు తుడువడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ శాసన సభ ఎన్నికల ముందు చారిత్రాత్మకమైన ఓరుగల్లు వేదికగా రైతు భరోసా భారీ బహిరంగ సభలో అన్నదాతలకు ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మాట తప్పని, మడుమ తిప్పని నేతగా నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన దానిని స్పూర్తిగా తీసుకున్న నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి స్వర్గీయ వైయస్‌ఆర్‌ను ఆదర్శంగా తీసుకొని మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర రైతాంగం, రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా నేడు రైతుల ఖాతాల్లోకి లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులు జమ కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి పంట రుణ మాఫీ రూపాయలు లక్ష జమ కానున్నాయి. సాయంత్రం 4గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి మండల కేంద్రాలలో రైతు వేదిక భవనాల్లో దృశ్యశ్రావణం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రదర్శించే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 31వేల కోట్ల

## గడ్చిరోలి జిల్లాలో ఎదురుకాల్పులు



2 పేజీలో

12 మంది మావోయిస్టులు మృతి

ఆటోమెటిక్ ఆయుధాలు స్వాధీనం

ఎస్పై మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

ఘరవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

*ములుగు క్రైమ్, ప్రభాతవార్త :*

మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఝరవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15 మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు సమీపంలో డై ఎస్పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు, సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి. ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటివరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్ఎస్ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్ఎల్ఆర్ సహా 7 ఆటోమెటివ్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ అత్రం



## ఎన్నాళ్లీ కన్నీళ్లు?

వరద చుట్టూ ముడితే గిరిజన గూడేలకు దారేది..?

కలెక్టర్ పర్యవేక్షించిన అధికారులు పనితీరు మారలేదంటున్న గిరిజనం?

2 లో..

- ఐరన్ బ్రిడ్జి నిర్మాణంపై ఇంజనీరింగ్ అధికారులకు అవగాహన లేదా.?
- గిరిజనుల అభివృద్ధికి కోట్లు... నేటికి తప్పని గిరిజనుల పాట్లు..?



*ములుగు, జులై 17, ప్రభాతవార్త :*

పాలకులు మారినా ఐటీడీఏ అధిరుల తీరు మాత్రం మారడం లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీడీఏలో అనేక అక్రమాలకు బీజం వేసిన అధికారులు నేటికీ అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. గిరిజనాభివృద్ధి కోసం వందల కోట్లు ఖర్చు చేశామని కాగితాల్లో లెక్కలు చూపుతున్నా ఆదివాసీ గూడేల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉంది. వరదలు వస్తే బాహ్యా ప్రపంచంతో

# ఎన్నాళ్లీ కన్నీళ్లు?

మొదటి పేజి తరువాయి

సంబంధాలు తెగిపోయి బిక్కుబిక్కుమంటున్న గిరిజనుల గోడు ఇందుకు నిలువెత్తు నిదర్శనమవుతోంది.ప్రభుత్వాలు ఎన్ని మారినా గిరిజన గూడేల తలరాత మారలేదని ఆదివాసి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఐటీడీఏలో గిరిజనుల అభివృద్ధి రాతలు కాగితాలకే పరిమితం తప్ప గిరిజనుల తలరాత ఏమీ మారలేదని బహిరంగంగానే గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఆదివాసుల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు లెక్కల్లో కనబడుతున్నా ఇప్పటికీ చిక్కుల్లో ఉన్న ఆదివాసీ పల్లె అభివృద్ధికి దారి ఎప్పుడు పడుతుందో అర్థం కాని పరిస్థితులలో వారు కొట్టుమిట్టాడుతున్నారు. చినుకుపడితే చాలు సర్రున పొంగే వాగు వంకలతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేత పట్టుకుని ప్రాణభయంతో మూగగా రోదిస్తున్న గిరిజనులెందరో ఉన్నారు.

**కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా గిరిజన పల్లెల్లో కనపడని అభివృద్ధి ..?**

పూర్తి లోతట్టు ప్రాంతమైన ములుగు జిల్లాలోని వర్షాకాలం వచ్చి అకాల వరదలతో పలు గ్రామాల జలదిగ్బంధమై బాహ్య ప్రపంచంతో సబంధాలు తెగిపోతున్నాయి. గతేడాదిలో కురిసిన భారీ వర్షాలకు ఏటూరునాగారం మండలంలో కొండాయి గ్రామ పరిధిలో జంపన్న వాగుపై నిర్మించిన వంతెన



కొట్టుకుపోయింది. మల్యాల, కొండాయి, గోవిందరాజుల కాలనీ తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గిరిజన గ్రామాలను చుట్టుముట్టిన వరదతో చెట్టుకొకరు పుట్టకొకరు చెల్లా చెదురై ఆకలితో అలమటిస్తూ నిద్రలేని కాలరాత్రులు గడిపిన అమాయక ఆదివాసీలు కష్టాలు ఎంత చెప్పినా తక్కువే వరద తగ్గిన తర్వాత వంతెనకు ఇరువైపులా పైపులు వేసి తాత్కలిక మట్టి రోడ్డు వేశారు. మేడారం జాతర సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో 24లక్షల రూపాయలతో తాత్కాలిక రహదారి నిర్మించారు. గిరిజన గూడేల ప్రజల రవాణా కష్టాలు తీర్చేందుకు ఐటీడీఏ 35 లక్షల వ్యయంతో కూలిన వంతెన స్థానంలో ఐరన్ బీమ్స్‌తో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు ఇటీవల పనులు ప్రారంభించగా అవి నేటికి అసంపూర్తిగానే ఉన్నాయి. జూన్ 18వ తేదీన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐరన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఎక్కడ కూడా నాణ్యతకు రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. అయినా ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఐరన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులలో నిబద్ధతగా పనిచేసిన సందర్భాలు లేవని పరిసర ప్రాంత గిరిజన ప్రజలు అంటున్నారు.

రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు వాగు ప్రవాహ ఉధృతికి జంపన్న వాగు బ్రిడ్జి వద్ద నిర్మించిన తాత్కాలిక మట్టి రోడ్లు రెండూ కొట్టుకుపోయాయి. ఫుట్ ఓవర్ బ్రిడ్జి జాయింట్లు ఊడిపోయి.. ఎపుడు విరిగిపడతాయో తెలియని దుస్థితి నెలకొంది. ఈ ఏడాది తమకు రవాణా



కష్టాలు తప్పట్లేదని, గత సంవత్సరంలా మళ్లీ వరద ముంపు చుట్టూ ముడితే అత్యవసరమైతే మాకు దిక్కెవరని గిరిజనం కన్నీరు పెడుతున్నారు.

**ఐరన్ బ్రిడ్జి నిర్మాణంపై ఇంజనీరింగ్ అధికారులకు సరియైన అవగాహన లేదా..?**

ఐటీడీఏ నిధుల నుండి 35 లక్షల రూపాయలతో చేపట్టిన ఐరన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులలో వెల్డింగ్ ప్రక్రియ కీలకం. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో పలు రకాలుగా ఇనుప కడ్డీలను జత చేస్తూ నిర్మాణ పనులు ముందుకు సాగాలి. వెల్డింగ్ ప్రక్రియలో కీలకంగా వెల్డింగ్‌కి ఉపయోగించే వెల్డింగ్ రాడ్స్ నాణ్యతే కీలకం.. నాసిరకం వెల్డింగ్ రాడ్స్ ఉపయోగించి నిర్మాణ పనులు చేపడితే వాటి పనిలో నాణ్యత ఉండదని తెలుస్తోంది. హడావుడిగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకుందాం అనుకున్న ఇంజనీరింగ్ అధికారులు సరైన వెల్డింగ్ చేసే నిపుణులను ఎంచుకోలేదని విమర్శలు వినపడుతున్నాయి. నిర్మాణానికి ఉపయోగించే ఇనుము ఎంత నాణ్యత ఉన్నదైన వాటిని కలుపుతూ చేసే వెల్డింగ్ సామాగ్రి కూడా అంతే నాణ్యతది వాడితేనే అనుకున్న ఫలితం ఉంటుందని వెల్డింగ్‌లో అపార అనుభవం ఉన్న వారు అంటున్నారు. వివిధ పరిస్థితులలో వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించే అనేక రకాల వెల్డింగ్లు ఉన్నాయని వారు అన్నారు. ఫోర్ట్ వెల్డింగ్, ఆర్క్ వెల్డింగ్, ఆక్సి-ఇందన వెల్డింగ్, షీల్డ్ మెంటల్ ఆర్క్ వెల్డింగ్, గ్యాస్ మెటల్ ఆర్క్ వెల్డింగ్, ఫ్లక్స్-కోర్డ్ ఆర్క్ వెల్డింగ్, ఎలక్ట్రోస్లాగ్ వెల్డింగ్, లేజర్ పుంజం వెల్డింగ్, ఎలక్ట్రాన్ పుంజం వెల్డింగ్, అయస్కాంత పల్స్ వెల్డింగ్ రకాలు ఉంటాయని పేర్కొన్నారు.

**అధికారులలో చిత్త శుద్ధి లోపించిందా..?**

అవును గిరిజన గూడేలలో ఎక్కడ చూసినా ప్రస్తుతం ఇదే మాట వినపడుతుంది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణలో ఐటీడిఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులుసరైన వెల్డింగ్ నిపుణులను ఎంచుకోవడంలో తప్పటడుగు వేశారనే మాటలు వినబడుతున్నాయి. వెల్డింగ్ నిపుణుడి ఎంపికే అధికారులలో చిత్తశుద్ధి లోపించిందనడానికి నిదర్శనమని ఆదివాసి ప్రజలు అంటున్నారు. మేడారంలో ఉన్న జంపన్న వాగుపై 2004 సంవత్సరంలో కేవలం 30 రోజుల వ్యవధిలోనే నిర్మించిన బ్రిడ్జి అనేక వరదలను తట్టుకొని చెక్కుచెదరక నేటికి 20 సంవత్సరాలు గడిచిన హుందాగా నిలబడి ఉంది. నాటి ఇంజీరింగ్ అధికారుల నిబద్ధతకు అది నిదర్శంగా ఉందని గిరిజనులు అంటున్నారు. ఏది ఏమైనా గిరిజన గూడేలు అభివృద్ధి చెందాలంటే మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఐటీడిఏ పీవో ఎప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో సమావేశం అవుతూ ములుగు జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టి దిశగా కృషి చేయాలని ఆదివాసీలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# గడ్చిరోలి జిల్లాలో ఎదురుకాల్పులు

మొదటి పేజి తరువాయి

అత్రం అలియాస్ విశాల్ అత్రం ఒకరిగా గుర్తించారు. మావోయిస్టుల గుర్తింపు, ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో సీ-60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి. గాయపడిన జవాన్లను హుటాహుటిన కాంకేర్ జిల్లా బ్యాండ్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి అక్కడ నుంచి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలి తరలించి వైద్య చికిత్సలు అందించారు. ఎదురుకాల్పులు జరిపి తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.







# ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - జిల్లా అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధిని విడుదల చేయాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు రేవెల్లి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి పట్టణంలో బుధవారం ఏకలవ్య జయంతి వేడుకలు తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏకలవ్యుని చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భరీ చేయాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రైబల్ కార్యాలయం ఏర్పాటు చేసి ఎరుకల సభ్యులకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఎరుకల జాతి అభ్యున్నతికి ఏకలవ్యుని బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవా సమితి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, దాసరి కిష్టయ్య, లోకిని మల్లేష్, రేవెల్లి శీనయ్య, మానుపాటి సంపత్, వెంకటేష్, సార్ల సాయిలు, మానుపాటి ఆంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు ట్యాంక్ జయదేవ్, పాల్గొన్నారు.

# పిహెచ్‌డి మస్టర్ కేటాయింపులపై కార్మికుల నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పిహెచ్‌డి మస్టర్ కేటాయింపుల విషయంపై సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3లో రెండవ షిఫ్ట్‌లో కార్మికులు బుధవారం నిరసనకు దిగారు. కార్మికులకు కేటాయించిన పిహెచ్‌డిలలో కోత విధించడంతో కార్మికులు ఆందోళన చేపట్టారు. యిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు పిహెచ్‌డిలు కేటాయించే విషయంలో యూనియన్ నాయకులతో సంప్రదించకుండా కేటాయింపులు జరిపారని, తీరా కార్మికుడు విధుల నిమిత్తం వస్తే కేటాయించిన దాంట్లో సగం మంది కార్మికులనే విధులకు అనుమతిస్తామని చెప్పడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతి రూపం అన్నారు. 75శాతం మంది కార్మికులకు పిహెచ్‌డి మస్టర్లు కేటాయించి, 50శాతం మంది కార్మికులను మాత్రమే అనుమతిస్తామనడం సరైన విధానం కాదని దుయ్యబట్టారు. దీంతో 2గంటలు విధులకు ఆటంకం కలిగింది. అన్ని యూనియన్ల నాయకులు, కార్మికుల ఆందోళనలతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం కార్మికులకు కేటాయించిన పిహెచ్‌డి మస్టర్లకు అనుమతించడంతో వివాదం సద్దుమణిగి కార్మికులు విధులకు హాజరయ్యారు.

# బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని సింగరేణి బొగ్గు లారీ లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. గోదావరిఖని ఫైవ్ ఇంక్లయిన్ గ్యాస్ గోడౌన్‌లో సింగరేణి బొగ్గు లారీ లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికుల రాష్ట్ర కమిటీ సమావేశం మధు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు శాసన సభలో లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుల సమస్యలపై చర్చించి, కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## అధ్వాన్నంగా సీతానాగారం రోడ్డు

### ఇబ్బందులు పడుతున్న ప్రజలు

గూడూరు, జూలై 17, ప్రభాతవార్త

ఎక్కడపడితే అక్కడ గుంతలు, వర్షపు నీటి కుంటలు వెరసి మండలంలోని సీతానాగారం తారు రోడ్డు. ఈ రోడ్డుపై నిత్య ప్రయాణించే వాహనదారుల ఇబ్బందులు వర్ణనాతీతమంటున్నారు. కొత్త రోడ్ల నిర్మాణాల మాట దేవుడెరుగు...ఇబ్బందికరంగా ఉన్న రోడ్లను ముందు బాగుచేయాల ంటుంన్నారు ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు. సుమారు పదిహేనేళ్ల క్రితం నిర్మించిన ఈ తారు రోడ్డు నేడు అధ్వాన్న స్థితికి చేరింది. ఎన్‌హెచ్-365 నిర్మాణం సందర్భంగా టిప్పర్ల కొద్ది మొరం ఈ రోడ్డుపై తరలించిన సమయంలో ఎక్కువగా రోడ్డు డ్యామేజి అయిందంటున్నారు. రోడ్డు బాగుచేయించి ఇస్తామని చెప్పి పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఆ తర్వాత గుంతలమయంగా మారిన తారు రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయడం గాని, రెనివల్ చేయడం కానీ జరగలేదని ఆరోపిస్తున్నారు. మండలంలోని జాతీయ రహదారిపై ఉన్న భూపతిపేట నుండి సీతానాగారం మీదుగా కొమ్ములవంచ, భీమునిపాదం, వంపుతండా, లైన్‌తండా నుండి గూడూరు మండల కేంద్రం వరకు ఈ తారురోడ్డు రింగ్ రోడ్డుగా ఉంది. కొమ్ములవంచ శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న జలపాతం వద్దకు సందర్శకులు వెళ్లడానికి కూడా ఈ రోడ్డు మార్గమే ప్రధానమైనది. అటు భూపతిపేట నుండి ఇటు గూడూరు నుండి వాహనాల రద్దీ ఉంటుంది. ప్రధానంగా సీతానాగారం, కొమ్ములవంచ వాసులకు గుంతలమయంగా మారిన ఈ రోడ్డు ఇబ్బందులకు గురిచేస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట చేలకు వెళ్లాలన్నా, మండల కేంద్రానికి, అటు నర్సంపేటకు వెళ్లాలన్నా వారికి ఈ రోడ్డే దిక్కు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ రోడ్డు వాహనాల రాకపోకలతో బిజీగానే ఉంటుంది. పని దినాల్లో, సెలవు రోజుల్లో ఈ రద్దీ సాధారణమనే చెప్పవచ్చు. అలాంటి పరిస్థితుల్లో అధ్వాన్నంగా మారి ఉన్న ఈ రోడ్డును బాగు చేయాల్సిన భాధ్యత కలిగిన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. గూడూరు నుండి లైన్‌తండా మీదుగా భీమునిపాదం వరకు ఆర్టీసి బస్సు సౌకర్యం కొరకు కూడా ప్రయత్నిస్తున్నట్లు మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ తాజాగా స్థానికంగా జరిగిన ఓ కార్యక్రమంలో ప్రకటించారు. అయితే ఈ రోడ్డు దుస్థితిపై కూడా దృష్టి సారించి దానిని బాగుచేసే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.






## మట్టెవాడ గ్రామంలో వైద్యశిబిరం

గూడూరు, జూలై 17, ప్రభాతవార్త



మండలంలోని మట్టెవాడ గ్రామంలో బుధవారం అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 43 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారిణి యమున తెలిపారు. శిబిర నిర్వహణ అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి నీరు నిల్వ ఉన్న పాత్రలను పరిశీలించి ఇంటివారితో వాటిని శుభ్రం చేయించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో వైద్యుడు నరేష్, సిబ్బంది సర్దార్‌బాబు, కవిత, పుష్పలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సంబురాలు

### కురుమ సంఘం జెండావిష్కరణ

గూడూరు, జూలై 17, ప్రభాతవార్త

గూడూరు మండలంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని హిందూ కుటుంబాలు భక్తి ప్రపత్తుల మధ్య జరుపుకున్నాయి. పండుగ సందర్భంగా తెల్లవారుతూనే స్నానాలు చేసి ఇష్ట దైవాలకు పూజలు చేసారు. పట్టణంలోని దేవాలయాలకు వెళ్లి దేవతలను దర్శించుకొని పూజారుల ఆశీర్వాదాలు పొందారు. తొలి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని గొల్లగూడెంలో బీరన్న దేవుడికి బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం గొల్లగూడెం వాసులు తొలిఏకాదశి పర్వదినం రోజు బీరన్న, కామరాతి, మహంకాళి దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. గొల్లగూడెంతో పాటు బొల్లెపెల్లి, గాజుటగట్టు, పొనుగోడు గ్రామాలకు కూడా చెందిన కురుమ కుటుంబాలవారు ఈ బోనాల వేడుకను ఘనంగా జరుపుకున్నారు. గొల్లగూడెం బీరన్న దేవుడి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించగా బోనాలను సమర్పించే ముందు దేవతలకు అభిషేకాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా తొలి ఏకాదశి పండుగ ఆనవాయితీలో భాగంగా గొల్లగూడెంలో కురుమ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కురుమ సంఘం ప్రతినిధులు, కుల పెద్దలు బీర అశోక్, మండల ఉపేందర్, కోరె అనిల్, మండల కొమురయ్య, మంగ చేరాలు, దయ్యాల ఉపేందర్, కుండె కిషన్, కోరె పాపయ్య, మంగ కొమురయ్య, మండల మల్లేష్, శ్రీనివాస్, మల్లయ్య, కుమారస్వామి, రాంచంద్రయ్య, రవి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రులను కలిసిన బిజెపి నాయకులు

గూడూరు, జూలై 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్‌కుమార్, జి కిషన్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి ఈ ప్రాంత సమస్యల గురించి విన్నవించినట్లు గూడూరు మండలానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ తెలిపారు. బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు యాప సీతయ్యతో కలిసి వీరిని ఢిల్లీలో కలిసి మాట్లాడినట్లు తెలిపారు. జిల్లాలోని పలు సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఏకలవ్య పాఠశాలల్లో ఒబిసి, ఒసి సామాజిక వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు కూడా సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో వీరితో పాటు చీకటి కిరణ్, చందు, మోహన్, పద్మ, శ్రీనివాసశర్మ ఉన్నారని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

కేసముద్రం రూరల్, జూలై 17, ప్రభాతవార్త

రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. సంస్కరణలతో పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమ దోచేవిధంగా చట్టాలను చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వలన ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కమ్యూనిస్టులు పోరాడుతారన్నారు. అనంతరం కోరుకొండ పల్లిలో ఇటీవల మరణించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాపసభకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అజయ్‌సారథిరెడ్డి, చొప్పరి శేఖర్, పెరుగు కుమార్, మంద భాస్కర్, హైమావతి, కొమురయ్య, సోమయ్య, గురువయ్య, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ కొండ చిలువ లభ్యం

కొత్తగూడ జూలై 17 ప్రభాతవార్త



మండలంలోని వేలుబెల్లి గ్రామపంచాయితీలోని చెరువులో 15 అడుగుల కొండ చిలువ చేపల వలలో చిక్కుకొని ఉండడంతో అది చూసిన రైతులు భయంతో పరుగులు తీశారు. విశయం తెలుసుకున్న అటవి శాఖ అధికారులు అక్కడికి చెరుకొని కొత్తగూడ రేంజికి తీసుకొచ్చారు. రెండు గుట్టల మధ్య చెరువు ఉండడంతో కొండచిలువలు వరదకు కొట్టుకొస్తున్నాయి. ఇటీవల కాలంలో కొండచిలువలు వలలకు చిక్కడం వరుసగా ఇది మూడోసారి. కాగా బుధవారం లభ్యమైన కొండచిలువను దట్టమైన అటవి ప్రాంతంలో వదిలివేసినట్లు ఎఫ్ఎస్ఓ రాకేష్ వర్మ, బీట్ ఆఫీసర్ సూరయ్య, ఎనిమల్‌ట్రాకర్ శివకృష్ణ తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

గూడూరు, జూలై 17, ప్రభాతవార్త

ఇటీవలి కాలంలో గూడూరు జాతీయరహదారిపై చోటు చేసుకుంటున్న ప్రమాదాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గూడూరు సిఐ బాబురావు కోరారు. పట్టణ శివారులోని జాతీయ రహదారిపై బుధవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బారికేడ్లు ఏర్పాటు చేసారు. రోడ్డుకు ఇరువైపుల సైడ్‌డ్రెయిన్స్‌ను ఆక్రమించి ఉన్న దుకాణదారులకు ఈ సందర్భంగా పోలీసులు నోటీసులు జారీ చేసారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులతో సహకరించాలన్నారు. సైడ్ డ్రెయిన్స్‌పై ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను, నేమ్ బోర్డులను వెంటనే తొలగించాలని కోరారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రోడ్డు రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నగేష్, సిబ్బంది ఉన్నారు.



## నేడు రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

### -నేటి నుండి లక్ష వరకు రుణాలు మాఫీ ప్రారంభం

*కాటారం, జూలై 17, ప్రభాతవార్త*

నేడు మధ్యాహ్నం 4 గంటలకు ముఖ్యమంత్రిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని కాటారం మండలం వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ బుధవారం తెలిపారు. కాటారం మండల కేంద్రంలోని రైతువేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చని మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రుణమాఫీ రైతులు మాట్లాడవచ్చిని తెలిపారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేడుకల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

## ఈ నెల 18న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*



ఈ నెల 18న సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోడు భూముల హక్కు పత్రాల కోసం నిర్వహించే కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మణుగూరు మండలం సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు కోరారు. ఆయన బుధవారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వలస ఆదివాసీలు విద్యుత్ సౌకర్యం, సాగు నీరు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎస్టీ సర్టిఫికేట్ కూడా వలస ఆదివాసీలకు లేవన్నారు. అన్ని సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బొల్లం రాజు, నందం ఈశ్వర్‌రావు, లెనిన్‌బాబు, నర్సింహారావు, వంగయ్య, గంగయ్య, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదు

### మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులకు బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చట్టబద్దంగా కార్మిక వర్గానికి అందాల్సిన ప్రయోజనాల కోసం యాజమన్యాన్ని ప్రశ్నించే వారికి ఏదో ఒక సాకుతో చార్జిషీట్ ఇస్తున్నారని అన్నారు. కనీసం గనుల వద్ద ఆంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. యాజమాన్యం కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల నిర్లక్ష్య దోరణి అవలంబిస్తుందని ఏరియాలో కార్మిక వర్గం భయాందోళకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏరియా అధికారులు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అందుబాటులో ఆంబులెన్స్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో పీరీల పండుగ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*



పినపాక నియోజక వర్గంలోని మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, పినపాక మండలాల్లో పీరీల పండుగను బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆయా మండలాల్లో పీర్ల ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. పీరీలను ఎత్తుకుని ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అగ్ని గుండం చుట్టూ సంప్రదాయంగా ప్రదక్షిణలు చేస్తూ ఆనందంగా గడిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాలిపేరు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

*చర్ల, ప్రభాతవార్త ::*



చర్ల మండలంలో తాలిపేరు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పెరగడం వలన గేట్లు ఎత్తి దిగువకు ప్రాజెక్టు అధికారులు విడుదల చేయడంతో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ప్రాజెక్టును సందర్శించారు. తాలిపేరు ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయంలోని సీసీ కెమెరాలను పర్యవేక్షించారు. దిగువన ఉన్నగ్రామాలకు ముందస్తుగా సమాచారాన్ని తెలియజేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధికారులు, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

*చర్ల, ప్రభాతవార్త :*




చర్ల మండలం తహసిల్దార్ కార్యాలయంలో 17 కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులను ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా పంపిణీ చేశారు. మండల తహసిల్దార్ నరసింహారావు, ఆర్ఐ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

తొలిఏకాదశి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో రేగుబల్లి గ్రామానికి చెందిన పాండవ కృష్ణ భజన మండలి బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించి భజనలను చేశారు. భజన బృందం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆధ్వర్యంలో ఏకాదశి విశిష్టతను వివరించారు. అలాగే మండలంలోని నడికుడి వద్ద కాళికా దేవి ఆలయంలో దుమ్ముగూడెంలోని శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో, లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో, సీతారాంపురంలోని శివాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## మిషన్ భగీరథ కార్మికుడి మృతికి ఐఎఫ్‌టీయూ సంతాపం

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలంలో ఆర్/డబ్ల్యూ పంప్ హౌస్ వద్ద వాచ్మెన్‌గా పనిచేసే మిషన్ భగీరథ కార్మికుడు అనారోగ్య కారణంగా మద్దిబోయిన సంతోష్ బుధవారం మరణించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీథ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ, మిషన్ భగీరథ కార్మికులకు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తమ సంతాప సానుభూతిని తెలిపారు. నాయకులు కొండా చరణ్, మేడి సుందర్ మాట్లాడుతూ .. సంతోష్ మరణం ఎంతో బాధాకరమని, మిషన్ భగీరథ కార్మిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని చర్ల సూపర్‌వైజర్ అధికారికి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించి అధికారి వీలైనంత మేరకు సంతోష్ కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, వినయ్, రాజేష్, కిరణ్, నాగరాజు, ప్రశాంత్, పవన్, వెంకట్, అరుణ్, బాబు, ప్రశాంత్, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## క్రమంగా పెరుగుతున్న లక్ష్మీ(మేడిగడ్డ)బ్యారేజ్ ఉధృతి

*మహాదేవపూర్ (కాటారం), జూలై 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ వరద ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుంది. గత రెండు రోజుల నుండి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఉభయ నదులలోకి వరద నీరు చేరి ప్రవహిస్తుంది. దీంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద 49,500 క్యూసెక్కుల వరద వస్తుండగా బ్యారేజ్‌లో పూర్తిగా 85 గేట్లన్ని ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఇరిగేషన్ అధికారులు దిగువకు తరలిస్తున్నారు. మరోవైపు ఎగువన ఉన్న కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల నీటిమట్టం 5.40 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుంది.

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

*గణపురం, జూలై 17, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి బోనాలను మదిరాజ్ కులస్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏకాదశి పండుగ రోజు పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ముదిరాజ్ నాయకులు, మహిళలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు కుల పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్‌లో బీరప్పస్వామికి ఘనంగా కురుమ కులస్తులు బోనాలు

*గణపురం, జూలై 17, ప్రభాతవార్త*



మండలంలో ని చెల్పూర్‌లో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కురుమ కులస్థుల కుల దైవము బీరప్ప స్వామికి డోలు చప్పుల్లతో గొర్రె పొట్టేళ్లతో కుల పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద ఉమ్మాళ్ల రాజయ్యా, కురుమ సంగం అధ్యక్షులు ఉమ్మల రవి, కేవైసీఎస్ భూపాలపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు నీలా రమేష్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరిగే అనిల్, కార్యదర్శి కడారి నవీన్, కంచు రాజు, నరిగే నవీన్, కంచు నాగరాజు, దేవ రమేష్, అన్నం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలను చట్టబద్ధం చేసిన అధర్మ శాస్త్రాలను తిరస్కరించాలి

**సామాజిక పీడన ఆర్థిక దోపిడీని ఏకకాలంలో అంతం చేయాలి.**

**కులవివక్షను సమర్థించే బీజేపీని నిరోధించాలి.**

**దళిత శోషన్ ముక్తి మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు బి.వి. రాఘవులు**



హన్మకొండ ఎడ్యుకేషన్, జులై 17, ప్రభాతవార్త :

దేశంలో అసమానతలను చట్టబద్ద చేసిన అమానవీయ అధర్మశాస్త్రాలను ప్రతిఒక్కరు తిరస్కరించాలని, సామాజిక పీడన ఆర్థిక దోపిడీకి వ్యతిరేక ఏకకాలంలో ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలని దళిత్ సోషల్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ ఉపాధ్యాక్షులు బివి రాఘవులు పిలుపునిచ్చారు బుధవారం హనుకొండ దీపా విద్యుత్ భవన్‌లో నిర్వహిస్తున్నా కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతుల్లో కులం వర్గం అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కులం పేరుతో మనుషుల్ని ముక్కలు చేసి వాటిని వంశపారంపర్యంగా అసమానతల్ని చట్టబద్ధం చేసిన దుర్మార్గ శాస్త్రాలను ప్రతి ఒక్కరు తిరస్కరించాలన్నారు భూమి చదువు ప్రకృతి వనరులను మెజారిటీ ప్రజలకు దక్కనీయకుండా చేసిన ఆ తప్పుడు శాస్త్రాల వల్లే దేశం నేటికీ వెనుకబడి ఉందన్నారు. దేశ అభివృద్ధికి ఆటంకంగా కులం నిలిచిందన్నారు. కుల వివక్ష అంటరానితనాన్ని సంపూర్ణంగా సమర్థించే రాజకీయ పార్టీ బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. బిజెపి విధానాలను బలపరిచే వాళ్ళు కుల అసమానతల్ని అంగీకరించడం, సమర్థించడమేనని చెప్పారు. దళితుల బలహీన వర్గాలపై రోజురోజుకి పెరుగుతున్న దాడులు దౌర్జన్యాలను బిజెపి ఖండించిన పాపాన పోలేదన్నారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడల్లా రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలు నాశనం చేయడానికి ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తుందన్నారు. దేశంలో కీలక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం, కార్పొరేట్ శక్తులకు అమ్మడం ద్వారా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీజేపీ పని చేస్తుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సిద్ధిస్తుందన్నారు. బిజెపి 10 ఏళ్ళ పాలనలో దళితులు మహిళలు మైనారిటీలపై రెట్టింపు స్థాయిలో దౌర్జన్యాలు పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా 20 శాతం ఉన్న దళితులకు బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం ఎందుకు నిధులు కేటాయించలేదో బీజేసీ సమాధానం చెప్పాలన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎందుకు నీరుగార్చారో జవాబు చెప్పాలన్నారు. దళితుల్లో అత్యధికులు రెక్కల కష్టం మీదనే జీవిస్తున్నప్పటికీ వారి జీవన ప్రమాణాలు ఎందుకు మెరుగు పరచలేకపోతున్నారని విమర్శించారు. స్వాతంత్రం తరువాత కూడా దళితలు అమానుష కులవివక్ష అనుభవించడం అంటే పాలకులు చూపిన వివక్షకు కారణం కాదా అని ప్రశించారు. బిజెపి మనువాద విధానాలను సామాజిక ప్రజాస్వామిక అభ్యుదయ శక్తులు సమైక్యంగా ప్రతిఘంటించాలన్నారు. దేశ ప్రజల రక్షణ కవచంగా ఉన్న రాజ్యాంగం ప్రమాదంలో పడిందని చెప్పారు. హిందూ మతం ప్రమాదంలో ఉన్నదని బిజెపి నేతలు పదే పదే వల్లిస్తున్నారని కానీ హిందువులు బిజెపి విధానాల వల్ల ప్రమాదంలో ఉన్నారని ఆయన చెప్పారు. మతం ప్రమాదంలో ఉంటే పెద్ద సమస్య కాదని కానీ మనిషి ప్రమాదంలో ఉంటే దేశం తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటుందన్నారు. కుల అనిచివేత దౌర్జన్యాలు అన్నిటికి వ్యతిరేకంగా కలసి వచ్చే అన్ని శక్తుల్ని రాజ్యాంగ లౌకిక విలువల పరిరక్షణ కోసం విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీస్కైలాబ్ బాబు సంఘ నిర్మాణం పని పద్దతులు అనే అంశంపై క్లాస్ బోధించారు. ఈ క్లాసులలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టి స్కైలాబ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద సంపత్, పల్లెర్ల లలిత, నందిపాటి మనోహర్, ఆరూరి కుమార్, డి. రాధాకృష్ణ, డి రామ్మూర్తి, కోట గోపి, టి సురేష్, దుర్గం దివనకర్, ఎం. ప్రకాష్ కరత్, హనుమకొండ జిల్లా నాయకులు ఒరుగంటి సాంబయ్య, దూడేపాక రాజేందర్, కనకం కావ్యశ్రీ, రాంబాబు, దాసరి నరేష్, అర్షం రామ్‌కి, గబ్బెట రామ్ కుమార్, ముడుసు నారాయణ కుమార్, రమేష్, జ్యోత్స్న, విజయ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.




## రుణమాఫీతో రైతుల జీవితాల్లో వెలుగులు

ఎడ్యుకేషన్ కేయూ, జులై 17 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుందని కేయూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమల్లురంజిత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను గిట్టుబాటు ధర కల్పించడంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులను కౌలురైతులను పట్టించుకున్న నాయకుడే లేడని, కనీసం ఎరువులు, విత్తనాలు కూడా సకాలంలో సరఫరా చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. రైతుబంధు పేరుతో వేలకోట్లరూపాయలను దుర్వినియోగం చేసి ఎకరాల కొద్ది వ్యవసాయ భూమి కలిగిన సొంత పార్టీ నేతలు ఆర్థికంగా బలపడ్డారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల అభ్యున్నతికోసం నిరంతరం కృషిచేస్తుందని అందులో భాగంగానే ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండులక్షల రుణాన్ని మాఫీ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వంపై ఆర్థికభారం పడుతున్న అప్పులు వెంటాడుతున్నా రైతులు సంక్షేమంకోసం ఆ భారాన్ని సైతం లెక్కచేయకుండా రైతుల పక్షాన కాంగ్రెస్‌పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

**-అధికారుల నిర్లక్ష్యం నీరు నేలపాలు**

**-కలుషితం అవుతున్న నీరు**

పరకాల, జులై 17, ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం విలీన గ్రామం సీతారాంపురంలో మిషన్ భగీరథ పైప్ లైన్‌కు 50 మీటర్ల పరిధిలో రెండు మూడు చోట్ల లీకుల మయంగా మారింది.లీకులు జరిగిన ప్రాంతంలో బురద నీటిలో పందులు, పశువులు సంచరించి బురద నీరు ప్రధాన పైపుల గుండా నీరు సప్లై లేని సమయంలో అదే నీరు వెళ్లడంతో వాటిని ఇంటింటికి నల్లా నీరు ద్వారా స్థానికులు త్రాగు నీరుగా వాడటంతో అనేక మంది స్థానికులు రోగాల బారిన పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చూసి చూడనట్లు ఆరోపణలు ఉన్నాయి.గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి రెండు నెలల నుంచి నీరంతా వృథాగా రోడ్డుపై పారుతున్నప్పటికీ అధికారులు,సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు పైప్ లైన్ లీక్ సరిచేసి పరిశుద్ధమైన జలాలను అందించిన ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.

## మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ

పరకాల,జులై 17, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మొహరం సందర్భంగా షర్భత్ బుధవారం పంపిణీ చేశారు.మొహరం నెలను పురష్కరించుకొని పాలతో చేసిన షర్బత్‌ను హసేన్ హుస్సేన్‌ల స్మారకార్థం పంపిణీ చేశారు.మొహరం నెల విశిష్టత గురించి మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు జిలాలోద్దీన్ వివరించారు.కాగా ఈనెల విషాధ నెల అని హసేన్ హుస్సేన్‌లు శత్రువుల చేతిలో అమరులయ్యారని పేర్కొన్నారు.ముస్లింలు 10 రోజులపాటు సంతాప దినాలుగా పాటిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధికార ప్రతినిధి మహమ్మద్ మక్సుద్ అలీ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఖాజా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బియాబాని, ఈద్గా మసీద్ ఇమామ్ ఇను మొద్దిన్, రబ్బాని, జమాల్, నాయిమ్, అబ్రహార్ జియా ఇబ్రాన్, మత పెద్దలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూతనిద్దాం

**-తంగళ్ళపల్లి రమేష్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పొన్నం యువసేన నాయకులు తంగెళ్లపల్లి రమేష్ పరామర్శించి తన వ్యక్తిగతంగా మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు చేయూతనిచ్చి ఆపదల ఉన్నవారిని ఆదుకోవాలని రమేష్ సందర్భంగా అన్నారు. తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యంతోపాటు రూ.2వేలను ఆర్థిక సాయం అందించినట్లు వారు అన్నారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, గోడిశాల అర్జున్ గౌడ్, గోడిశాల రాజయ్య, అంబాల స్వామి, జనగాని సురేష్, ప్రదీప్, రజక సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి రాజు, సల్మాన్, తంగళ్ళపల్లి భద్రయ్య పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విచ్చల విడిగా నడుస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కర్నే బాబురావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎక్సైజ్ సీఐని కలిసి చట్ట వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో పీవీకాలనీ, మల్లారం, కూవనవరం గేటు సమీపంలో, సింగరేణి మేయిన్ చెక్ పోస్టు వరకు అనేక బెల్టు షాపులు ఇబ్బడి ముబ్బడిగా నడుస్తున్నాయని అన్నారు. ఈ మార్గం గుండానే పెద్ద ఎత్తున కార్మికులకు డ్యూటీలకు హాజరవుతారని పరిశ్రమలకు సమీపంలో నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐని కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

## గర్జిస్తున్న గ్రామ సింహాలు

**-భయాందోళనలో స్థానికులు**

**-పట్టించుకోని అధికారులు,పాలకులు**

పరకాల-ప్రభాతవార్త:



పరకాల పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి.పలు గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రమ వడంతో భయభ్రాంతుల కు గురవుతున్నారు.రాత్రిళ్ల ఒంటరిగా,వాహనాలపై వెళ్లే వారిపై విరుచుకుపడుతున్నాయి.కొత్తవారి మాట అలా ఉంచితే కాలనీ వారు వచ్చినా తరుముతూ కరుస్తున్నాయి.ఇక కొత్తవారి పరిస్థితి చెప్పనవసరం లేదు.ఒక్కసారి గుంపుగా చేరి కాటు వేస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు,.అంతేకాకుండా కొందరు యజమానులు వేళల్లో పెంపుడు కుక్కలను వీధుల్లో వదిలేయడంతో అవి కనబడిన ప్రతి ఒక్కరిపై దాడికి దిగుతున్నాయి.ఆదర్శనగర్, రాంనగర్, ఆకులవాడలో వాహనదారులపై దాడిచేసి కరుస్తున్నాయి.కుక్కలను అరికట్టడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు,పాలకవర్గం పట్టించుకుని గ్రామ సింహాల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ముగిసిన మొహరం వేడుకలు

పరకాల, జులై 17, ప్రభాతవార్త

పరకాల డివిజన్‌లో మొహరం(పీరీల పండుగ) బుధవారం ఘనంగా ముగిశాయి. పరకాల డివిజన్ పరిధిలోని గ్రామాల్లో పీర్ల పండుగలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. కులమతాల కతీతంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొహరం నెల ప్రారంభంలో పీరీలను కూర్చోబెట్టి పది రోజుల పాటు గుండం ఏర్పాటు చేసి తెలంగాణ యాసలో చుట్టూ తిరుగుతూ పాటలను పాడారు. పదవరోజు పీరీలను ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించి సాయంత్రం చెరువుల వద్దకు బావుల వద్దకు తీసుకెళ్లి శాంతింపజేశారు. గ్రామాల్లో వివిధ వేషదారణలో ప్రజలుపాల్గొన్నారు. భక్తులు బారీ ఎత్తున హాజరై పీరీలకు కుడుకలు దట్టీలు సమర్పించారు. గత పది రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బుధవారంతో మొహరం వేడుకలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రి సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం

ఏటూర్‌నాగారం, జూలై 17, ప్రభాతవార్త:
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణశాఖ అభివృద్ధిశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఏటూర్‌నాగారంలో బస్ డిపో నిర్మాణానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఏటూం నాగారంలో బస్ డిపో నిర్మాణంతో అంతర్‌రాష్ట్రాల రవాణా మరియు ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఆకాక్షించారు. ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత సీతక్క అని కొనియాడుతూ ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం 400 కోట్లతో అంతర్గత రోట్లు, సంక్షేమ భవనాలు, ములుగు మోడల్ బస్టాండ్ కోసం నిధులు మంజూరు చేసిన రూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్, జిల్లా



కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్‌ఖాన్, జిల్లా అ ధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు, మాజీ జెడ్పిటీసి నామచరణ్‌చంద్ గాంధీ, మండల ప్రధాన కార్య దర్శి వావిలాల చిన్న యల్లయ్య, శివాలయం కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్, యలగందుల మాధవ్, సరికొప్పుల శ్రీనివాస్, వావిలాల నర్సింహా రావు, కొండగొర్ల పోశయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా మొహర్రం వేడుకలు



చౌటుప్పల్, జూలై 17 ప్రభాతవార్త
చౌటుప్పల్ మండలంలో బుధవారం మోహరం పర్వదిన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డులో గల పీర్ల కొట్టంలో ఏర్పాటు చేసిన పీర్లను ఉదయం 5 గంటలకే బయటికి తీసి పట్టణ పురవీధుల గుండా డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని చౌరస్తా వద్దకు పీర్లు చేరుకుని అలాయ్.. బలాయ్ తీసుకున్న తర్వాత భక్తులు తమ మొక్కలను తీర్చుకున్నారు. కానుకలుగా దట్టీలను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ముగింపు వేడుకల సందర్భంగా ఆల్వ చుట్టూ తిరిగి రత్నా నగర్‌లోని బావిలో పడేయడంతో మోహారం వేడుకలు ముగిశాయి. ఈ కార క్రమంలో ముస్లీం సోదరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, హిందువులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ తన సొంత నిధులతో పీర్లకొట్టంను రిపేర్ చేయించినందుకు మోహారం సందర్భంగా ఘనంగా సత్కరించారు. వేడుకల్లో పాశం రామరాజు, తోర్పునూరి మల్లేశం, పల్సం శ్రీను, సత్యం, మునుకుంట్ల ఎల్లయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, చింతకింది అంజియ్య, ఊడుగు ఇస్తారి, మారుపాకల శంకరయ్య, సైదులు, కార్తిక్, కిష్టయ య్య, శ్రీను, చింతకింది జంగయ్య, జానీ, మలిగె లింగస్వామి, మలిగె రమేస్, ముజావర్ ఎండి.బాబా, యాట సంతు, మున్నా, అంతటి నరేష్, రమేస్, గణేష్, డాకోజు అజయ్ తదితరులున్నారు.

## కుల మతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు

హాలియా, ప్రభాతవార్త, జులై 17:
హిందూ ముస్లీం సోదరులు బేదాభిప్రాయాలు లేకుండా కుల మతాలకు అతీతంగా మొహారం వేడుకలను నిర్వహించుకుంటారని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ 1వ వార్డు ఇబ్రహీంపేటలో నిర్వహించిన మొహారం వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మొహారం వేడుకలను నిర్వహించడం అనవాయితీగా వస్తున్నటువంటి సంప్రదాయమన్నారు. అలవా చుట్టూ తిరుగుతూ జాంబియా అటలు అడుతూ తెల్లారుజామున పూనకం వచ్చిన వారు పీర్లను నిప్పుల కొలిమి నుండి తిప్పుతూ ఊరేగింపుగా



సాగనంపి వేడుకలను ముగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ జిల్లా నాయకులు అంజాద్‌ఖాన్, అన్వర్‌ఖాన్, ఫెరోజ్‌ఖాన్, ఉస్మాన్‌ఖాన్, లతీఫ్‌ఖాన్, అఫ్రోచ్‌ఖాన్, హమీద్‌ఖాన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

–మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్

మిర్యాలగూడ, జూలై 17 ప్రభాతవార్త
డిసిఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని బుధవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాల గూడ మండలం కొత్తగూడెం గ్రామ సమీపం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా



డిసిఎంలో 60 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. డ్రైవర్‌ను విచారించగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పిండిపోలు పర్వతాలు పిడిఎస్ బియ్యాన్ని ఏపిలోని నర్సింహా రావుకు చేరనున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో డ్రైవర్ కార్తిక్, గోపి, పర్వతాలు, నర్సింహ్మారావులపైకేసు నమోదు చేసినట్లు తెలిపారు. మూడు నెలల వ్యవధిలో 11 కేసులు నమోదు చేసి 330 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్నిస్వాధీన పర్చుకున్నట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

**పెద్దవూర, జూలై 17 ప్రభాతవార్త:**
మండలంలోని తుంగతుర్తి గ్రామంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా పీడీఎస్ రేషన్ బియ్యంను తరలిస్తున్నారని సమాచారం మేరకు పెద్దాపురం ఎస్ఐ సిబ్బందితో యుక్తంగా వెళ్లి తుంగతుర్తి గ్రామంలోని తెలకపల్లి సాంబశివ అను అతని ఇంటి



యందు సోదా చేయగా సుమారు 7క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నది. ఇట్టి బియ్యంను అదే గ్రామానికి చెందిన ఈసరం ఏడుకొండల్, వంగూరి నరేందర్, ఈసరం ఈదయ్య, దుగ్యాల సైదులు, వెంకటకృష్ణ ఇంకొంత మంది కలిసి అట్టి బియ్యంను మరో ముగ్గురు వ్యక్తులకు అధిక ధరలకు అమ్ముటకు కాసు సాంబశివ ఇంటిలో జమ చేసినారని తెలిసింది. ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడుతున్న పీడీఎస్ బియ్యంను అమ్మటం కానీ కొనటం గాని చట్టం ప్రకారం నేరం. ఇట్టి వ్యక్తులు చట్ట విరుద్ధంగా పీడీఎస్ బియ్యంను అధిక ధరలకు అమ్ముతున్నారు. కావున వారిపై కేసు నమోదు చేసి గోదాంకు తరలించామని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# ములుగు వార్త

## పెండింగ్ డీఏలు విడుదల చేసి పీఆర్సీ ప్రకటించాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్
ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధు సూదన్





**ములుగు, జూలై 17, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధు సూదన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులకు 5 పెండింగ్ డీఏలు ఉన్నాయని, ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న ఒక్క డీఏ కూడా ప్రకటించలేదని అన్నారు. అలాగే పే రివిజన్ కమీషన్ నుండి వెంటనే నివేదికను తెప్పించుకొని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో చర్చించి పీఆర్సీ ప్రకటించి జూలై 23 నుండి ఆర్థిక లాభం చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి నాన్ జాయినింగ్ పోస్టులకు వెంటనే ప్రత్యక్ష పద్ధతిలో ప్రమోషన్ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన ఐటిఐ విద్యార్థులు

ఏటూర్‌నాగారం, జూలై 17, ప్రభాతవార్త:



హైదరాబాదులోని ప్రావీణ్య స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీల్లో రాష్ట్ర స్థాయి నుండి 8 ఐటిఐల విద్యార్థులు పాల్గొన్యారు. ఈ పోటీల్లో ఏటూర్‌నాగారం ఐటిఐ విద్యార్థులు ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో సాయి కుమార్, వెంకటేష్, సిద్దార్థ్, స్వామి, చరణ్ కుమార్ మరియు మెకానిక్ ట్రేడ్‌లో నందు, శశికుమార్, ప్రవీణ్, సందీప్, శ్రీ తేజా, రమేష్‌లు ద్వితీయ బహుమతి పొందడంతో రూ. 25 వేల నగదును కైవశం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, మరియు ఏటివో వావిలాల మోవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల సంఖ్య పెంచేందుకు స్పెషల్ డ్రైవ్

మునగాల ప్రభాతవార్త:
అంగన్వాడీలో చిరునారుల సంఖ్యను పెంచే విధంగా మండల పరిధిలో నరసింహులగూడెం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఎం.సృజనారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య(ఈసీసీ)పై ప్రత్యేకంగా శిక్షణ అందించారు. చిన్నారుల సంఖ్యను పెంచేందుకు అంగన్వాడీ బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్య, బోధనా పద్ధతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్‌కు దిక్కు ఎవరు?

ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు

నల్లగొండ అర్బన్, జూలై 17,ప్రభాతవార్త

తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి జనరల్ బాడీ మీటింగ్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆడి టోరియంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి,జనరల్ సెక్రటరీ రామకృష్ణ హాజరై నారు. ప్రధానమైన సమస్య ఫీ రీయింబర్స్మెంట్‌పై చర్చించారు. యూని వర్సిటీ లో కళాశాలల మేనేజ్మెంట్ వారి సమస్యలు గురించి చర్చించారు.. ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో అందక పోవటం వలన కళాశాలల యాజమాన్యాలు భవన యజమానులకు అద్దెలు చెల్లించలేక పోవడం వలన కళాశాలలకు తాళాలు వేసి పరిస్థితి నెలకొన్నది. అధ్యాపకుల జీతాలు ఇవ్వలేక పోతున్నామని దానివలన అధ్యాపకుల రోజూ వారి ఖర్చులు కూడా లేక ఇబ్బందులకు గురై, సరైన బోధన చేయలేక, నాణ్యమైన విద్యను అందించుటకు వారి యొక్క ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవటంవలన నేటి విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీయం అయ్యే దిశగా పోతుందని యాజమాన్యాలు వాపోయారు. యాజమాన్యాలు అప్పుల ఊబిలో చిక్కుకొని, ఒకవైపు అప్పులకు వడ్డీలు కట్టలేక మరోవైపు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక నరక




యాతన అనుభవిస్తున్నారని వాపోయారు. ఇదే పరిస్థితి కొనసాగితే కాలేజీలు నడవడం ప్రశ్నార్థకమే అవుతుందన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల మహాత్మాగాంధీ యూనివర్సిటీ కళాశాల పరిధి ప్రెసిడెంట్ మారం నాగేందర్‌రెడ్డి, సెక్రటరీ మైలారిశెట్టి సైదారావు, ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధి అన్ని కళాశాలల కరస్పాండెంట్స్ హాజరయ్యారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

చండూరు,17,జులై,ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. చండూరు మున్సిపాలిటీకి చెందిన కలెట్ల రూపకు 15500, జెల్ల సుజాతకు 18000 రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, కోరిమి ఓంకారం,కోడి శ్రీనివాసులు, జిల్లా నాయకులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్,నల్లగంటి మల్లేష్, రామ్మూర్తి , గంట సత్యం,పల్లె వెంకన్న,భీమనపల్లి శేఖర్,కలెట్ల మారయ్య, గందూరి జనార్ధన్, ఇరిగి వెంకటేశం, బెల్లంకొండ శేఖర్,మాస కృష్ణ,గుంటి శ్రీను, జనార్ధన్, అశోక్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వార్షిక ఏకాదశి మహాయజ్ఞం



తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

వారాహి అమ్మవారికి కుంకుమార్చన

కట్టంగూర్,జూలై 17,ప్రభాతవార్త

జిల్లాలోని ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంగా ప్రసిద్ధి చెందిన కట్టంగూరు మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో లోకకళ్యాణార్థం సంకల్పించిన ఏకాదశి మహా యజ్ఞం తొలి ఏకాదశి పర్వదినమైన బుధవారంతో వసంతకాలం పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి మూలవిరాట్యులకు ప్రత్యేక పూజలు అభిషేకాల అనంతరం ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు.అనంతరం వార్షిక ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని ఆలయ పురోహితుడు శ్రీ రామడుగు శ్రీనివాసశర్మ,వారి తనయుడు పంచాంగకర్త రామడుగు అశ్విన్ కార్తీక్‌శర్మ, వేద పండితుడు కౌలక్ రోహిత్‌శర్మ,రుద్రబట్ల జితేందర్‌శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా యాగక్రతువును నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ మాట్లాడుతూ ఏకాదశి మహా యజ్ఞం ఎంతో పుణ్యదాయకమైనదని, అంతటి ప్రాశస్త్యం ఉన్న ఈయజ్ఞం ఏడాది పాటు మన ఆలయంలో నిర్వహించడం విశేషంగా చెప్పవచ్చన్నారు. ఈ యాగం నిర్వహణ వల్ల దేశ సౌభాగ్యంతో పాటు గ్రామ సౌభాగ్యం చేకూరు తుందని, యాగంలో పాల్గొన్న తిలకించిన వారికి ముక్తి కలుగు తుందన్నారు. వార్షిక మహా యోగం పరిసమాప్తం సందర్భంగా గురువారం మహా పూర్ణాహుతి అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ వారాహి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి సోమన్న సంధ్య,మీలా వేణుమాధవ్ పావని, గుండు వెంకన్న స్వరూప దంపతులతో పాటు ఇల్లందుల కృష్ణమూర్తిమనమ్మ, ఇల్లందుల రామ్మూర్తి సంధ్య, ఇల్లందుల పద్మ,కొత్త శోభ, గూడుపల్లి వాసవి,పోలా మాధవి, నాళ్ల వాసవి, సాధు వనిత, కడవేరు కృష్ణవేణి,బండారు నాగమ్మ, బవిరిశెట్టి ప్రవళిక,ఉప్పల రమాదేవి,కాపుగంటి రాజ్యం,కొంపల్లి మంగమ్మ, చేగొని వెంకటమ్మ, కోమటి భాస్కర్, ఒరుగంటి రమేష్,పబ్బతి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**నేడు లక్ష్మీనారాయణ స్వామి మహా యజ్ఞం పరిసమాప్తం....**

స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో చేపట్టిన ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమం పరి సమాప్తాన్ని పురస్కరించుకొని గురువారం మహా పూర్ణాహుతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ వెల్లడించారు.

# మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

మాజీ జడ్పీటిసి తరాల బలరామ్



**కట్టంగూర్, జూలై 17,ప్రభాతవార్త** మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ అని కట్టంగూర్ మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మునుకుంట్లలో జరిగిన పీర్ల పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొని పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈ పీర్ల పండుగను ఎంతో ఘనంగా జరుపుకొనే సంస్కృతి మన సొంతమని, కుల మతాలకు అతీతంగా పూర్వం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోందన్నారు. త్యాగానికి గుర్తుగా హిందూ ముస్లింలు ఐక్యంగా పీర్లపండుగను జరుపుకుంటారన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. అదేవిధంగా మండలంలోని బొల్లేపల్లి, అయిటిపాముల, ఈదులూరు తదితర గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని తమ మొక్కులను సమర్పించుకున్నారు.

**డిండిలో..** మండలవ్యాప్తంగా బుధవారం పీర్లపండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పీర్ల పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి పూజలు చేశారు. ఈసందర్భంగా తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం పీర్లను ఊరేగింపుగా నిర్వహించి బావిలో వేశారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్ బిజినెస్ పేరుతో మోసం

...ఆర్థిక మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

..ఎస్ఐ బి.యాదయ్య

చింతపల్లి,17,జూలై,ప్రభాతవార్త:

అధిక వడ్డీ ఆశ చూపి ప్రజల వద్దనుండి ఆశ చూపి ప్రజల వద్దనుండి ఆన్‌లైన్ ట్రేడింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడుల రూపేణా డబ్బులు తీసుకొని, చివరకు తిరిగి ఇవ్వకుండా పరారైన ఉదంతం చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలో జరిగిన విషయం విదితమే.ఎస్.మనీష్‌రెడ్డి అనే వ్యక్తి ఆన్ లైన్ ట్రేడింగ్ పేరుతో పలువురి వద్ద డబ్బులు వసూలు చేసి తిరిగి ఇవ్వకుండా పరారు కావడంతో గోడుకొండ్ల గ్రామానికి చెందిన బండి శివ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా,మనీష్ రెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు జుడీషియల్ రిమాండ్‌కు మనీష్‌రెడ్డిని పంపినట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య బుధవారం వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం మదిని మనీష్‌రెడ్డితోపాటు గోడుకొండ్ల విటి నగర్ మాల్ గ్రామం,చింతపల్లి మండలంకు చెందిన వీరమల్ల మహేష్,గాదగోని సందీప్‌లను అరెస్టు చేసి జుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. అరెస్టు చేసిన సందర్భంలో వీరినుండి మారుతి సుజికి కారు,3 యాపిల్ ఫోన్లు, లాప్‌టాప్,2 బ్యాంకు చెక్కుబుక్కులు ,ప్లెక్సీ,స్టాంపు సీజ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు కొంతమంది బాధితుల వద్దనుండి వివరాలు సేకరించామని, ఆన్ లైన్ బిజినెస్ పేరిట అధిక వడ్డీ ఇస్తామని డబ్బులు వసూలు చేసి మనీష్‌రెడ్డి ఆన్ లైన్ బెట్టింగ్‌లో ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలిందని ఎస్ఐ తెలిపారు.ఇందులో పాల్గొన్నమిగతా నిందితులపై కూడా చర్య తీసుకుంటామన్నారు. ఇంకెవరైనా దీనికి సంబంధించిన బాధితులు ఉంటే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. స్వల్ప కాలంలో తక్కువ పెట్టుబడితో అధిక మొత్తం ఇస్తామంటే వారి మాటలు నమ్మి మోసపోవద్దని అట్టి వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ యాదయ్య సూచించారు.





# భూ తగాదాల్లో పోలీసులు డబ్బులు తీసుకున్న వీడియో హల్‌చల్


**సంస్థాన్‌నారాయణపురం, జూలై 17 ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణపురం మండలం కడపగంటితండాకు చెందిన అన్నతమ్ముల భూ వివాదంలో స్థానిక పోలీసులు స్టేషన్‌కు రాగానే వారి వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తులు డబ్బులు ఇస్తూ సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం చర్చనీయాంశంగా మారింది. స్థానిక పోలీస్ స్టేషన్ వెనుకాలే డబ్బులు తీసుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది.

# జిల్లాలో తొలిఏకాదశి సందర్భంగా ప్రత్యేకపూజలు

*జనగామ టౌన్, జులై 17 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలలో తొలిఏకాదశి సందర్భంగా ప్రత్యేక అలంకరణలతోపాటు పూజలు, అభిషేకాలు నిర్వ హించారు. బుధవారం శ్రీ మహావిష్ణువు యోగనిద్రకు ఉపక్రమించే పరమ పవిత్రమైన రోజైన తొలి ఆషాడమాసంలోని తొలిఏకాదశినే శయనైక ఏకాదశి లేదా తొలి ఏకాదశి అంటారు. ఏకాదశి రోజున శ్రీహరి యోగనిద్రకు వెళ్లి కార్తీక మాసంలో దేవుత్తని ఏకాదశి రోజున మేల్కొంటాడని నమ్మకం. అంతగాకుండా తొలి ఏకాదశి నుంచే హిందూవుల పండుగలు ప్రారంభమవుతాయని విశ్వసిస్తుంటారు. ఈ తొలిఏకాదశి సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని బాణాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి, స్థానిక పోలీస్‌స్టేషన్ వెనుకవైపుగల చెన్నకేశవస్వామి దేవాలయంలోని విష్ణుమూర్తికి అలాగే పలు శివాలయాలలో ఆలయ పూజారులు,అర్చకులు ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి శ్రీనగరేశ్వర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వాసవిమాతకు శాఖంబరి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ పూజారి ప్రసాద్‌శర్మ ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవాసవి కన్యకాపరమేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో విష్ణుపారాయణం నిర్వహించారు. దేశంలో వర్షాలు భాగా కురువాలని పంటలు బాగా పండాలని లోక కళ్యాణార్థమై ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర దేవాలయంలో ఆషాడ మాసం, తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు రాజేష్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మొదట గణేష్‌పూజతో ప్రారంభ మైన ఈ పూజా కార్యక్రమం పార్వతీ పరమేశ్వరులు, సీతారాములకు దీపం, ధూపం, నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆషాడం సందర్భంగా దుర్గామాత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

– పాలకుర్తి మండలకేంద్రంలో తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని శ్రీచండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన లోక కళ్యాణార్థమై మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అర్చకుల మంత్రోచ్చారణల మధ్య విశేష అలంకరణ నీరాజనం మంత్ర



పుష్పములు, తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవోపేతంగా నిర్వ హించారు. మండలంలోని వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయాల్లో మామిడి తోరణాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

– రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయ ప్రాంగ ణంలో బుధవారం తొలిఏకాదశి పండుగ సందర్భంగా తెల్లవారు జామున వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వ హించారు. ప్రధాన అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ నేపథ్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

– తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తరిగొప్పుల మండల వ్యాప్తంగా న్ని దేవాలయాలలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వ హించారు. తెల్లవారుజామునుంచే దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మండలకేంద్రంలోని భక్తాంజనేయస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, శంభులింగేశ్వర, చెన్నకేశవ ఆలయం, కనకదుర్గా ఆలయాలలో పురోహితులు విశేష పూజలు నిర్వహించి భక్తులకు స్వామివార్ల దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీచేశారు.

– చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీస్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి దర్శనార్థం భక్తులు వివిధ గ్రామాలనుంచి అధికసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేకపూజలు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శించుకున్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

**మూడు రోజులలో 36000 టన్నులకు ఆటంకం**

**ఏరియాకు 10 కోట్ల మేర ఉత్పత్తి నష్టం**

*భూపాలపల్లి, జులై17, ప్రభాతవార్త*

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గనులలోకి నీరు చేరటం వలన బొగ్గు ఉత్పత్తికి విఘాతం ఏర్పడింది. ఉపరితల గనుల ప్రదేశాల్లోకి భారిగా నీరు చేరినందున సింగరేణి అధికారులు నీటికి బయటకు భారీ విద్యుత్ మోటార్ల సహాయంతో పంపిస్తున్నారు. మూడు రోజులలో కురిసిన వర్షాల కారణంగా ఉపరితల గనులలో బెంచ్‌లు బురదమయంగా మారటంతో పాటు భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం మూలంగా భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02, 03 గనులు నీటమునగగా గత మూడు రోజుల నుండి రోజుకు 6 వేల చొప్పున బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. కేటికే ఓసీపీ 02లో 18000, కేటికే ఓసీపీ 03లో 18000 టన్నుల బొగ్గు ఉత్పత్తికి నష్టం కలిగింది. దీంతో సుమారు రూ. 10 కోట్ల ఉత్పత్తికి నష్టం ఏర్పడింది. ఇదిలా ఉండగా కేటికే ఓసీపీ 02లో ప్రతి రోజు 30 వేల టన్నుల జిపిఎం, కేటికే ఓసీపీ 03లో ప్రతి రోజు 60 వేల జీపీఎం నీటిని బయటకు భారీ విద్యుత్ మోటార్ల సహాయంతో నీటిని పంపిస్తున్నట్లు గ్రూప్ ఆఫ్ ఏజంట్ వెంకట్రామిరెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులను రాజును చేస్తాం

**-రూ. 178.66 లక్షలతో ధర్మారావుపేట ఊర చెరువు మరమ్మత్తు పనులు పూర్తి**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*గణపురం, జులై 17, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పాలనలో రైతులను రాజును చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ధర్మారావుపేట శివారు ఊరచెరువు గండ్లు పూడ్చివేసిన పనులు పూర్తి చేయగా ఆ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఒకేరోజు భారీ వర్షం కురవడంతో ఊరి చెరువుకు పలుచోట్ల గండ్లు పడి నీరు పూర్తి స్థాయిలో బయటకు వెళ్లిందని చెరువు ఆయకట్టు పరిధిలో నాట్లు వేసుకోలేని చెరువు ఆయకట్లు పరిధిలో నాట్లు వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.దీంతో ప్రభుత్వం స్పందించి. రూ. 178.66 లక్షలతో మరమ్మతు పనలు ప్రారంభించగా ప్రస్తుతం అవి పూర్తయ్యాయని ఈ వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలు సాగు చేసుకోవచ్చని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఐబీ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్, ఏఈఈలు మహేందర్, సొసైటీ చైర్మన్ కుమార్ యాదవన, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, స్థానిక నాయకులు భాస్కర్ రావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌నాయక్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

*మహబూబాబాద్,జులై17,ప్రభాతవార్త*

గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆదర్శ ఉపాధ్యాయుడు గుగులోతు కిషన్‌నాయక్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, హరినాయక్‌లు అన్నారు. ఇటీవల పదవీ విరమణ పొందిన కిషన్‌నాయక్‌ను బుధవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ మరోవైపు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాడని



కొనియాడారు. దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారిలో చైతన్యాన్ని కల్పించాడన్నారు. ఉద్యమాలకు స్ఫూర్తి కిషన్‌నాయక్ అని అతన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు కిషన్‌నాయక్, సీతారాంనాయక్, రెడ్యానాయక్, బద్రి, గట్టి శ్రీను, న్యాయవాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి

**-టియుడబ్ల్యూజె 143**

*నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధి కోసం పాటు పడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ 143 కన్వీనర్ బిఆర్ లెనిన్, వరంగల్ కన్వీనర్ కక్కర్ల అనిల్ కుమార్, కో కన్వీనర్ తుమ్మ శ్రీధర్ రెడ్డిలు అన్నారు.బుధవారం నర్సంపేట మండలంలో నూతనంగా టియుడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వ రషీదులను అందజేశారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యలను యూనియన్ దృష్టికి పలువురు జర్నలిస్టులు తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో ఉగ్గిడి శివుడు(ఆంధ్రజ్యోతి), అబ్బు వెంకట్ రెడ్డి (సాక్షి), రడం శ్రీనివాస్ (వార్త), కారుపోతుల విజయ్ కుమార్ (నమస్తే తెలంగాణ), గొడిశాల సదానందం (టి న్యూస్), వడ్లకొండ రాజ్ కుమార్ (ఐ న్యూస్), సొడరాపు మధు (జర్నలిస్టు),కుమార్ (నమస్తే తెలంగాణ), అనిల్ (సాక్షి), సాంబయ్య (సాక్షి), ఆకుల అశోక్ (సాక్షి), రమేష్ (సాక్షి), వీరాచారి (6టివి), ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ గైడ్‌లైన్స్ రైతులకు అన్యాయం

**-వరికెల కిషన్ రావు**

*పరకాల, జులై 17, ప్రభాతవార్త*



ప్రభుత్వం విడుదల చేసిన గైడ్‌లైన్స్ రైతులకు అన్యాయం చేసేలాగా ఉన్నాయని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రూ.2లక్షల రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ రైతాంగంలో ఆశలు రేపిందన్నారు.రాష్ట్రంలో కొత్తరేషన్ కార్డులు ఇవ్వలేదని,ఆశ్చర్యకంగా రేషన్ కార్డు అనే కండిషన్ పెట్టీ చాలా మంది లబ్దిదారులకు మాఫీ ఎగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఒకే రేషన్ కార్డులో ఉన్న అన్న దమ్ములు భూములు పంచుకొని వేర్వేరుగానే బ్యాంకు లోన్,రైతు రుణాలు తీసుకుంటారని వారి పరిస్థితి ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మార్గదర్శకాలు చూస్తే రైతులకు అన్యాయం చేస్తున్నట్లు ఉందని అన్నారు.ఇంట్లో ఒకే రేషన్ కార్డు మీద చాలా మంది ఉంటే అందులో కేవలం ఇక్కరికే రుణమాఫీ ఇవ్వడంతో మిగతా వాళ్లు నష్టపోతారని తెలిపారు.ఒక్కరికి చిన్న ఉద్యోగం ఉన్నా ఆ కుటుంబానికి తెల్లరేషన్ కార్డు తీసేస్తున్నారని చెప్పారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని కిషన్ రావు డిమాండ్ చేశారు.

## పాత భవనాలు గుర్తించడంలో బల్దియా అధికారులు

**28వ కార్పొరేటర్ గందె కల్పన నవీన్**

*పోచమ్మ మైదాన్, జులై 17, ప్రభాతవార్త*

పాత భవనాలు గుర్తించడంలో బల్దియా అధికారులు విఫలం అయ్యారని 28వ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ డివిజన్ ముంపు ప్రాంతంలో ఉందని, కాలనీ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్ నగర్, భద్రకాళి చెరువు బండ చుట్టూ పక్కల ప్రాంతాలు, సంతోషిమాత కాలనీ, సాయి నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ నుంచి భద్రకాళి కాలనీ దుర్గాదేవి కాలనీ ఎస్సీ కాలనీ. ఈ కాలనీలో కొంతమంది చుట్టుపక్కల గ్రామాల్లో వారి ఆస్తులు అమ్ముకుని ఇక్కడ కొంతజాగ కొనుక్కొని కూలి, ఆటో, పెయింటింగ్ లాంటి పనులు చేస్తూ జీవనం గడుపుతున్నారు. అలాంటి పేదలను ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇబ్బంది పెట్టడం భావ్యమా అని ఆమె ప్రశ్నించారు. నీడ కల్పించాల్సింది పోయి ఉన్న నీడను కూల్చడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. 1997లో టిడిపి ప్రభుత్వం వారికి ఇంటిస్థలాల కోసం పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆ స్థలంలోనే పేదలు ఇండ్లు కట్టుకున్నారు. వారు ఇంటిపన్నులు, నల్లా పన్నులు కడుతున్నారు. కాగా హైకోర్టులో కేసు ఉందని నెపంతో వారిని భయాందోళనకు గురి చేయడం న్యాయమా అని ఆమె ప్రశ్నించారు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. వరంగల్ నగర ప్రజాప్రతినిధులు తమ డివిజన్ ప్రజలు ఆవేదన అర్థం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రామిని సుమన్, కొత్తపెల్లి రాజేష్, లోకేష్, పవన్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

**-సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**



*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలని సీపీఎం బ్యూరో బీవీ రాఘవులు అన్నారు.బుధవారం హన్మకొండ రాంనగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలుకు పూనుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాం అని,కానీ ప్రకటించిన విధివిధానాల్లో చాలా లోపాలు ఉన్నాయన్నారు.కౌలు రైతులను,రైతు మిత్ర బృందంలను విస్మరించారని,వారికి కూడా రుణమాఫీ అమలు చేయాలని అన్నారు.రీ షెడ్యూల్ చేసిన రుణాలకి వర్తింపజేయాలని,కుంటి సాకులతో కొంత మందిని మినహాయించాలని చూడరాదన్నారు.పాసు పుస్తకాలు లేక పోయినా, పహానిలో పేరున్న రైతులకు కూడా వర్తింపచేయాలన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, ఎటునాగారం ఈ ప్రాంతాల్లో ఇలాంటి గిరిజన రైతులు ఎక్కువగా ఉన్నారన్నారు.జనగణన, కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని,బీసీలకు ఎంత శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని దానిలో వివాదం వుంది కాబట్టి కుల గణన వెంటనే చేయాలన్నారు.కోర్టు తీర్పు పేరుతో గుడిసెలను వారంలో తొలగిస్తామని చెబుతున్నారని,ఇది అన్యాయం అని హనుమకొండ బంధం చెరువులో ఎక్స్ సర్వీస్ మెస్ ప్రభుత్వ ఆఫీసులు, స్వాతంత్ర సమరయోధులు కొంతమంది విలేకరులకు చెరువు శిఖములోనే పట్టాలించారని,కానీ పేదల ఇండ్లను కూల్చేస్తామన్నారని,ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి, ఎస్ వాసుదేవ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, రాగుల రమేష్, ఎం.చుక్కయ్య, దొగ్గెల తిరుపతి, జి రాములు పాల్గొన్నారు.

# ఆర్టీసి డీలాక్స్ మహిళా ప్రయాణికుల లక్కీడ్రా

**-బహుమతులు ప్రధానం చేసిన వరంగల్ రీజినల్ మేనేజర్**



*ప్రభాతవార్త-బాలసముద్రం:*

ఆర్టీసీ డీలాక్స్ బస్సులలో ప్రయాణించిన మహాళా ప్రయాణికులకు లక్కీడ్రా ద్వారా బహుమతులను అందజేస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. బుధవారం హన్మకొండ బస్టాండ్‌లో హనుమకొండ- అప్పల్-హైదరాబాద్ రూట్‌లో తిరిగే డిలాక్స్ బస్సులకు సంబంధించి మహిళ ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించారు.ఇందులో కొత్తగూడెంకు చెందిన మండల రాజ్యం(ప్రథమ), వరంగల్ ఎస్బిహెచ్ కాలనీకి చెందిన ఎం.ఊర్మిళ(ద్వితీయ), హనుమకొండ గుడిబండల్‌కు చెందిన మౌనిక(తృతీయ)లు ఉన్నారు.అనంతరం ఆర్ఎం మాట్లాడుతూ డీలక్స్ బస్సులలో ప్రయాణిస్తున్న మహిళ ప్రయాణికులకు ప్రతినెల 1, 16వ తేదీలలో ఈ గిఫ్ట్ స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.లక్కీ డ్రాలో బహుమతి గెలుపొందిన మహిళా ప్రయాణికులు హనుమకొండ డిపోలో సంప్రదించి తమ బహుమతులను తీసుకెళ్ల వచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్స్ కేశరాజు భానుకిరణ్, మాధవరావు, వరంగల్ 1 డిపో మేనేజర్ వి.మోహన్ రావు, వరంగల్ 2 డిపో మేనేజర్ జి.సురేష్, జనగామ డిపో మేనేజర్ వి జ్యోత్స్న, తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి, మహబూబాబాద్ డిపో మేనేజర్ శివప్రసాద్, భూపాల్‌పల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మీ, పరకాల డిపో మేనేజర్ రవిచందర్, హనుమకొండ డిపో మెకానిక్ సూపర్వైజర్ వి.చంద్రశేఖర్, హనుమకొండ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ నిర్మల, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.ఎస్ రావు, పబ్బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.బహుమతులను కాసం పుల్లయ్య క్లాత్ స్టోర్స్ వారి సౌజన్యంతో అందజేస్తున్నట్లు హనుమకొండ డిఎం భూక్యా ధరంసింగ్ తెలిపారు.

# దుర్గేశ్వర స్వామి ఆలయంలో జంతువుల స్వైర విహారం

**గర్భగుడిలో జంతువుల మల,మూత్ర విసర్జనలు**

**ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లినా పట్టించుకోని ఈఓ**

**అర్చకుల తిప్పలు ప్రశ్నిస్తే పైఅధికారులకు ఫిర్యాదులు**

**పట్టించుకోని పాలకులు.. ఎండోమెంట్ ఉన్నతాధికారులు**



*పోచమ్మ మైదాన్, జులై 16, ప్రభాతవార్త*

వరంగల్ మహానగరంలో ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శివాలయాల్లో ఒక్కటైన దుర్గేశ్వర స్వామి ఆలయం అత్యంత పవిత్రమైన దేవస్థానం. నగరం నడిబొడ్డున 28వ డివిజన్‌లో ఉన్న ఈ శివాలయం ఎంతోమంది భక్తుల నమ్మికకు, విశ్వాసానికి ప్రతీక. ఇలాంటి పవిత్రమైన శివాలయంలో భారీగా పిచ్చిచెట్లు మెలిచి చిన్నపాటి వనంగా తయారైంది. అంతేకాకుండా గతకొంతకాలంగా వీధికుక్కలు, పిల్లులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తూ భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని భక్తులు అంటున్నారు. ఈ ఆలయంలో భద్రకాళి సమేత వీరభద్రుడు, దుర్గామాత కొలువై ఉన్నారు. భద్రకాళి అమ్మవారి గర్భగుడిలో విగ్రహం వెనుక భాగంలో పిల్లి రోజూ ఎలుకలను తిని దాని మాంసపు ముద్దలతో పాటు మల,మూత్ర విసర్జించడమే కాకుండా దుర్గామాత ఒడిలో అలాగే విగ్రహం ముందర పిల్లి విసర్జించడంతో గర్భగుడి దుర్వాసనతో పాటు పవిత్రతకు భంగం వాటిల్లుతుందని ఇందుకు ఈఓ జంతువులు లోనికి పోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అర్చకులు మొర పెట్టుకుంటున్నారు.

**అర్చకుల మొర పట్టించుకోని ఆలయ ఈఓ**

భగవంతుని సేవకే అంకితమైన అర్చకులు పరిచారకలు మల మూత్రాలను శుభ్రం చేయడం పరిపాటి కాదని, అంతేకాకుండా గత రెండు నెలలుగా పరిచారకులకు జీత భత్యాలు కూడా అందలేని ఈ విషయమై కొంతకాలంగా ఆలయ అర్చకులు నిఖిల్ శర్మ, పరిచారికలు ఫణిరాజు శర్మ ఆలయ కార్య నిర్వాహణ అధికారి ప్రసాద్‌తో పాటు ఆలయ ఉద్యోగిగా ఏండ్ల తరబడి పాతుకుపోయి రిటైర్‌మెంట్‌కు దగ్గరైన వినయ్‌లకు అర్చకులు విన్నవించుకున్నా ఫలితం శూన్యంగా ఉంది. ఈ విషయంలో సదరు అర్చకులకు వాదోపవాదాలు అయినప్పటికీ ఈవో మాత్రం ఈ విషయాన్ని ఎండో మెంట్ శాఖకు తెలియ పరిచి సమస్యను పరిష్కరించకపోవడం గమనార్హం. ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో చేసేదేమి లేక నిస్సాహాయ స్థితిలో అర్చకులు, పరిచారకలు ఉన్నారు. కొంతమంది భక్తులు ఈ విషయాలను పత్రికా ప్రతినిధుల దృష్టికి తీసుకురాగా ఈ విషయాలపై సదరు ఈవోను పాత్రికేయులు వివరణ కోరగా కొన్ని నెలలుగా వడ్రంగి దొరకడం లేదని, దొరికినా పనికి రావడం లేదని ఏదో సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. అంతేకాకుండా పనికట్టుకుని అర్చకులు ఆరోపణలు చేస్తున్నారని వారిపై సున్నితంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఆలయ మాన్యంతో అర్చకులకు ముడిపెడుతూ కుంటి సాకులు చెబుతూ వచ్చారు. పాత్రికేయులు వివరణ కోరిన విషయాన్ని ఈఓ ప్రసాద్ సదరు పై అధికారికి నేరుగా తెలిపి మరుసటి రోజు పర్యవేక్షణ పేరుతో ఆలయానికి రప్పించిన అర్చకులను,పరిచారకులను మందలించి ఇంకోసారి పత్రిక వారికి ఎవరైనా ఫిర్యాదు చేసినట్టయితే వారికి మెమోలు జారీ చేస్తామని వారిని బెదిరించినట్టు స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతధికారులు స్పందించి ఆలయ పవిత్రకు, ప్రతిష్టతకు భంగం కలకుండా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా జంతువులను కట్టడి చేసేవిధంగా ఈఓ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఆలయ ఈఓ, క్లర్కులపై వస్తున్న ఆరోపణలను సంబంధిత ఉన్నతాధికారులు ఏ విధంగా పరిగణనలోకి తీసుకుని విచారణ జరిపి వారిపై ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే..




## బీరన్న స్వామి బోనాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

*వరంగల్, జులై 17, ప్రభాతవార్త :*




బుధవారం వరంగల్ నగరంలోని సిటీలో జరిగిన బీరప్పస్వామి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొని బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నగర ప్రజలందరికీ బీరన్న బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

**-భారీగా తరలివచ్చిన భక్తులు**

**-స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

*గణపురం, జూలై 17, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లలో తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని బుధ వారం ఘనంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట గుళ్ళు ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వ ర్యంలో ఉదయం 6 గంటల



నుండి స్వామి వారికి రుద్రాభిషేకం, గణపతి నందీశ్వర పూజ అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తొలి ఏకాదశి పర్వదినం కావ డంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రుణమాఫీ సందర్భంగా సంబరాలు జరుపుకోవాలి

**కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్**

*ములుగు, జూలై 17, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పంట రుణమాఫీ డబ్బులను నేడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో కిసాన్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకోవాలని కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. మిఠాయిలు పంచుతూ రైతుల ఆనందాలను పంచుకోవాలని ఆయన కోరారు.

# మాదకద్రవ్యాలు సైబర్‌నేరాలపై యువతకు అవగాహన

జనగామ టౌన్, జూలై 17 (ప్రభాతవార్త) :



యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి భవిష్యత్‌ను కోల్పోవద్దని ఏసీపీ రాజమహేంద్రనాయక్ సూచించారు. జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో స్థానిక యువతకు జనగామ సీఐ రఘువతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏసీపీ రాజమహేంద్రనాయక్ పాల్గొని యువతకు మాదకద్రవ్యాలు, కొత్త బేర్ యాక్టులు, గంజాయి నిర్మూలన, సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని, మాదకద్రవ్యాలు, గంజాయికి అలవాటు పడి వారి భవిష్యత్‌ను కోల్పోవద్దని, అదేవిధంగా గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా యువతచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సృజన్‌కుమార్, శ్వేత, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

పాలకుర్తి, జూలై 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని శ్రీచండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన లోక కళ్యాణార్థమై మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య విశేష అలంకరణ నీరాజనం మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మండలంలోని వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయాల్లో మామిడి తోరణాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా తొలి ఏకాదశి పూజలు

రఘునాథపల్లి, జూలై 17 (ప్రభాతవార్త) :

రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీమహదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం తొలిఏకాదశి పండుగ సందర్భంగా తెల్లవారుజామున వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, పద్మశాలి సంఘం జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, రాజేశ్వరి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు

చిల్పూర్, జూలై 17 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీస్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి దర్శనార్థం భక్తులు వివిధ గ్రామాలనుంచి అధికసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేకపూజలు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శించుకున్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత ధాత మాజీ చైర్మన్‌పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బి.రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

పాలకుర్తి, జూలై 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీని జిల్లా సెక్రటరీ తోటకూర గట్టయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా కూస సతీష్, ఉపాధ్యక్షులుగా పూజారి దీపక్, ఎడవెల్లి సోమేశ్వర్, సెక్రటరీగా ఒరుగంటి సురేష్, జాయింట్ సెక్రటరీగా గుండు హరీష్, కొముర్రెల్లి, కోశాధికారిగా రాణాప్రతాప్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా హరీష్ నాగరాజు అఖిల్ ఎన్నుకున్నారు. అలాగే మండల కమిటీ చైర్మన్‌గా గంట రవీందర్‌ను నియమించారు. మండల కమిటీ ఎన్నిక అనంతరం కమిటీ సభ్యులు జిల్లా సెక్రటరీ తోటకూర గట్టయ్యను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడ బలోపేతానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, కోశాధికారి ఉప్పలయ్య, కోటిగంటి శ్రీనివాస్, సోంమల్లు, యాది, కొడిశాల అశోక్ పాల్గొన్నారు.

# ఇండోర్‌స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

చిల్పూర్, జూలై 17 (ప్రభాతవార్త) :



మండలంలోని నమిలిగొండ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇండోర్‌స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి బుధవారం తెలంగాణ క్రీడ అధికార సంస్థ చైర్మన్ శివసేనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్‌కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ కీసర దిలీప్‌రెడ్డి, ఘన్‌పూర్ మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొందూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు రడపాక దానియల్, లక్కిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, రఘునాథరెడ్డి, మనీ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మోతెరాజు కుటుంబానికి బియ్యం అందచేత

చిల్పూర్, జూలై 17 (ప్రభాతవార్త) :



చిల్పూరు మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల మోతె రాజు మరణించగా వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ లోడెం రజిత రవీందర్ పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గాలి ప్రవీణ్, కొండారాజయ్య, కొండరాజు, ముత్యాలు సంపత్, గుండబోయిన రాజు, వేణు, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

తరిగొప్పుల, జూలై 17 (ప్రభాతవార్త) :



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తరిగొప్పుల మండల వ్యాప్తంగా ఉన్న దేవాలయాలలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలకేంద్రంలోని భక్తాంజనేయస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, శంభులింగేశ్వర, చెన్నకేశవ ఆలయం, కనకదుర్గా ఆలయాలలో పురోహితులు విశేష పూజలు నిర్వహించి భక్తులకు స్వామివార్ల దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీచేశారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి

పాలకుర్తి, జూలై 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎర్రబెల్లి దయాకర్‌రావు అభిమాని మంద ఎల్లయ్య మరణించాడు. ఈవిషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అంతిమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు నల్లా నాగిరెడ్డి, మాచర్ల ఎల్లయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం

బచ్చన్నపేట, జూలై 17 (ప్రభాతవార్త) :



మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం అందచేసినట్లు కొన్నె మాజీ సర్పంచ్ వేముల వెంకటగౌడ్ తెలిపారు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బందారి అజయ్ అనే యువకుడు అనారోగ్యంతో మృతిచెందడంతో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గుత్తిసిద్ధిరాములు, మాజీసర్పంచ్ వేముల వెంకట్, సీనియర్ నాయకులు తాటికొండ నర్సింహాచారి, పిట్టల ఇస్తారి, ఉపాధ్యక్షుడు కొంక కనకరాజు, యూత్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, పిట్టల భిక్షపతి, బద్రి, రమేష్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన మనోజ్‌రెడ్డి

చిల్పూరు, జూలై 17 (ప్రభాతవార్త) :



చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును మర్యాదపూర్వకంగా కలిసి తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారని తెలిపారు.

# వైభవంగా బీరన్న భోనాల వేడుకలు

చెన్నారావుపేట, జులై 17, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట మండల కేంద్రం చెన్నారావుపేటతో పాటు కట్టయ్యపల్లి తదితర గ్రామాల్లో బీరన్న దేవుడి బోనాల వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్ల కురుమలు సాంప్రదాయబద్దంగా వేడుకలు జరుపుకున్నారు. గొల్ల కురుమల ఆరాధ్య దైవ్యం బీరన్నకు డప్పు చప్పుల మధ్య బోనాలు తీసుకెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డోలు చప్పులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కుండే కట్టయ్య, సారి గొల్ల రవి,, కుండె సురేష్, పోషాలు కుండె కొమురయ్య, కుండె కుమారస్వామి, సుధాకర్, కోరే కుమారస్వామి, మంగ సదయ్య, రవితేజ, భూషబోయిన సాంబయ్య, కొమురయ్య, చీర కుమారస్వామి, మజ్జిగ కుమారస్వామి, కంప సారయ్య, రాములు, ఆరె కట్టయ్య, మల్లికార్జున్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



**నెక్కొండలో** :మండలంలోని నాగారం గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కురుమ సంఘం కులస్తులు బీరన్నను కొలుస్తూ నైవేద్యాలతో ప్రసాదాలు చేస్తూ బీరన్నకు బోనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా కురుమ కుల సంఘం బొట్టు పెద్దమనుషులు మీరాల మల్లయ్య, అటికే పెద్ద కట్టయ్యలు మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కురుమ సంఘం కులస్తులు బీరన్నకు బోనాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. డప్పు డోలు, సన్నాయి వాయిద్యాలతో బీరన్న కొలాటాలతో డ్యాన్సులు చేస్తు, ప్రతి ఇంటి నుంచి నైవేద్యం, ప్రసాదాలతో వండిన బోనాన్ని మహిళలు ఎత్తుకొని బీరన్న గుడివరకు వెళ్లి భోనాలు సమర్పిస్తూ, మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. కురుమ సంఘం అధ్యక్షులు కంచ ఐలయ్య, ఉపాధ్యక్షులు మీరలా కుమారస్వామి మాట్లాడుతూ పంట పైరులు సమృద్ధిగా పండాలని, గొల్ల కురుమలకు గొర్లు సమృద్ధిగా పెరగాలని, పిల్లాపాపలతో అష్టైశ్వర్యాలతో కుటుంబాలు కలకాలం సంతోషంగా ఉండాలని తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బీరన్నకు నైవేద్యాలతో భోనాలు చేస్తు మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కులస్తులు, మహిళలు, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట వార్త**

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

నర్సంపేట, జులై 17, (ప్రభాతవార్త)



భద్రకాళి అమ్మవారిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వరంగల్ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రకాళి అమ్మవారిని బుధవారం కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజేందర్

చెన్నారావుపేట, జులై 17, (ప్రభాతవార్త)



చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన లక్క విజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా లక్క విజేందర్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం ఇచ్చిన నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డికి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్‌కి ,చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్‌కి మండల కమిటీ నాయకులకు,గ్రామ కమిటీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## మెస్,కాస్మోటిక్ చార్జీలను పెంచాలి

నెక్కొండ,జులై 17, (ప్రభాతవార్త)

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్టీ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైన బాత్రూం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా హాస్టల్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ కూడా విద్యార్థులకు దోమతెరలు, బెడ్ షీట్లు,మరియు తదితర వస్తువులు అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు మెసన కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఎస్ఎఫ్ఐ నాయకులు దేవేందర్, కళ్యాణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ వెంకటేశ్వరాలయంలో తొలి ఏకాదశి వేడుకలు

నర్సంపేట, జులై 17, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరాలయంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీభూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వాములకు పంచామృతము,పుష్పములతో అభిషేకము జరిపి భక్తులకు తీర్థ ప్రసాదములు ప్రసాదించినదని ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. అభిషేక కార్యక్రమానికి ఆలయ అర్చకులు ముదుల బైరామానుజా చార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శింగిరికొండ రవీందర్, బండారి దామోదర్, రామగోని సుధాకర్, దోమకుంట్ల సతీష్, శ్రీనివాస్, సాన్యో శ్రీనులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

చెన్నారావుపేట, జులై 17, (ప్రభాతవార్త)

మండల కేంద్రం చెన్నారావుపేటలో మొహర్రం వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ముస్లిం సోదరులు వారం రోజుల పాటు గ్రామంలో పీరీలతో వాడవాడను తిరుగుతూ భక్తి పారవాశ్యాన్ని చాటుకున్నారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పీర్లకు భక్తులు ప్రజలు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు పీరీల దేవుళ్లను నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎండి అయ్యూమ్, తాజా మాజీ కోఆప్షన్ ఎండి రఫీ, మండల కోఆప్షన్ ఎంఏ గఫర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, జన్నుతుల మహేందర్‌రెడ్డి, అంకుష్ రఫీ, బాషు, వసీం, అక్రమ్, చిరుతం సంపత్, చిరుతం రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి ఎస్ఐకి సన్మానం

దుగ్గొండి, జులై 17, (ప్రభాతవార్త)

నూతనంగా దుగ్గొండి ఎస్ఐ వెంకటేశ్వర్లు విధుల్లో చేరారు. బుధవారం నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. శాంతి భద్రతలకు ఆఘాతం కలుగకుండా పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదురుకోల కృష్ణతో పాటు మైసంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎస్ఐని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఇటుకాల నగేష్, నాయకులు గుండెకారి రాజేశ్వర్‌రావు, చెన్న బస్వరావు, కోతి విష్ణు, ఈద విజేందర్, రాజు, పోశాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల సమగ్ర కుల గణన యాత్రను విజయవంతం చేద్దాం

**-నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట, జులై 17, (ప్రభాతవార్త)



రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో సమగ్ర కులగన చేపట్టి స్థానిక ఎన్నికల్లో 42 శాతానికి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని గుర్తు చేయడానికి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులపాటు చేపట్టిన సమగ్ర కుల గణన యాత్రలో భాగంగా ఈనెల 18న వరంగల్ హంటర్ రోడ్‌లోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో సమగ్ర కుల గణన యాత్ర సభ నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు కులాలకు అతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కుల గణన సాధన యాత్ర సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెన్నూరి రవి, ఒడపల్లి రమేష్, బేతి భాస్కర్, శిరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి, బ్రహ్మచారి, యాట మోహన్, నీల సుధాకర్, కొలిపాక సుధాకర్, గొర్రె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, జూలై17, ప్రభాతవార్త

సీపీఎం పార్టీ ఆద్వర్యంలో వేసిన గుడిసె వాసులకు రెండు లక్షలతో బోరు మంజూరు చేయగా బుధవారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆద్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలందరికి మంచి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మంచి నీటి సౌకర్యం కల్పించాలని స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావుకు సీపీఎం వినతి పత్రం సమర్పించగా రెండు లక్షలతో బోరును



మంజూరు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ పేదల కోసం రెండు లక్షలతో బోరు వేయించిన ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇస్లావత్ దేవన్, సిరువ అనిల్, పిల్లలమర్రి నారాయణ, ముంజాల రవీందర్, రజనీకాంత్, నాగుల రాజిరెడ్డి, వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, ఆకుదారి రమేష్, మేకల మహేందర్, విజయలక్ష్మి, రజని, రజిత, నూనేటి నరేష్, రాజేందర్, రవికుమార్, గట్టు శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

## రుణమాఫీతో రైతులకు మేలు

**-అన్నదాతల తరుపున ప్రభుత్వానికి రుణపడి ఉంటాం**

**-రైతులకు రుణాలు ఇప్పించినందుకు సంతోషంగా ఉంది**

**-రేగొండ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు**



రేగొండ, జూలై 17, ప్రభాతవార్త

రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని వరినారులు వేయకుముందుకే అమలు చేస్తుండడం హర్షించదగ్గ విషయమని అన్నాఉ. మండలలో లక్ష రుపాయల లోపు రుణమాఫీ అయిన రైతులందరికి ఆయన అభినందనలు తెలిపారు. అన్నదాతలందరూ మళ్లీ రుణాలు తీసుకొని కొత్త పంటలు వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానాకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి, డిసిసి చైర్మన్ మానేని రవీందర్ రావుకి, మంత్రులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో తను ఎంతోమందికి పంట రుణాలు ఇప్పిం చాల్సిన, వారందరికి రుణాలు మాఫీ అవడం సంతోషంగా ఉందని అన్నా రు. తను ఈ ప్రభుత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

## భద్రాద్రిలో కుక్కల స్వైర విహారం

**-తీవ్ర ఆందోళనలో పుణ్యక్షేత్ర వాసులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత నెల రోజుల్లో వందల సంఖ్యలోనే స్థానికులు కుక్క కాటు భారిన పడ్డారు. పట్టణంలోని దాదాపు అన్ని కాలనీలలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ స్థానికులపై విరుచుకుపడుతున్నాయి. ప్రాణభయంతో ప్రజలు పరుగులు తీస్తున్నప్పటికి వెంట పడి మరి కరుస్తున్నాయి. ప్రజలు వీధుల్లోకి రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ప్రతి రోజు ఏదో ఒక సందులో ప్రజలు కుక్కకాటు భారిన పడుతూనే ఉన్నారు. గతంలో కాస్త ఈ ప్రమాదం తక్కువ ఉన్నప్పటికి ఈ ఏడాది రెట్టింపు అయింది. నడి రోడ్లపై గుంపులు గుంపులుగా కుక్కలు నిలబడుతూ భయంకరమైన అరుపులతో ప్రజలను ఉక్కిరి బిక్కిరికి లోను చేస్తున్నాయి. ప్రజలు ఆసుపత్రుల పాలు అవుతుండడంతో వైద్య ఖర్చులు భరించలేక పడరాని పాట్లు పడుతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ అధికారులు ఈ కుక్కల స్వైర విహారానికి అడ్డుకట్ట వేయడం లేదని, దీంతో కుక్కకాటు భారిన పడాల్సి వస్తుందని పుణ్యక్షేత్ర వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పరిష్కారం చూపాలని లేదంటే ప్రజల ప్రాణాలు హరీ అనే లేకపోలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా మొహరం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీక అయిన ఈ పండుగను ముస్లీంలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో పేరీలను ప్రధాన వీధులలో ఊరేగించి అనంతరం పాత గొమ్మూరు వద్ద ఉన్న దర్గా వరకు ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు. బూర్గంపహాడ్ నుంచి ఊరేగింపుగా పీరీలను పాత గొమ్మూరు దర్గా వద్ద రెండు గ్రామాలకు సంబంధించిన పీరీలను ఆలింగణం చేసుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహరం

చింతకాని ప్రభాతవార్త





మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో బుధవారం మొహరం వేడుకను ఘనంగా నిర్వహించారు. కులమతాలకతీతంగా గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా పండుగను నిర్వహించి మతసామరస్యానికి మొహరం ప్రతీక అని చాటిచెప్పారు. పది రోజుల పాటు నిష్టనియమాలతో ఉపవాసాలు ఉంటూ పీరీలను ఎత్తుకుని ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్ని గుండం చుట్టూ సంప్రదాయంగా ప్రదక్షిణలు చేస్తూ పరవశించిపోయారు. అలై దుల అంటూ ఆడుతూ పాడుతూ పది రోజుల పాటు మొహరం వేడుకను అంభరాన్నంటేలా నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొహరం వేడుకను విజయవంతంగా ముగించారు.


## భద్రాద్రిలో కుక్కల స్వైర విహారం

**-తీవ్ర ఆందోళనలో పుణ్యక్షేత్ర వాసులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత నెల రోజుల్లో వందల సంఖ్యలోనే స్థానికులు కుక్క కాటు భారిన పడ్డారు. పట్టణంలోని దాదాపు అన్ని కాలనీలలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ స్థానికులపై విరుచుకుపడుతున్నాయి. ప్రాణభయంతో ప్రజలు పరుగులు తీస్తున్నప్పటికి వెంట పడి మరి కరుస్తున్నాయి. ప్రజలు వీధుల్లోకి రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ప్రతి రోజు ఏదో ఒక సందులో ప్రజలు కుక్కకాటు భారిన పడుతూనే ఉన్నారు. గతంలో కాస్త ఈ ప్రమాదం తక్కువ ఉన్నప్పటికి ఈ ఏడాది రెట్టింపు అయింది. నడి రోడ్లపై గుంపులు గుంపులుగా కుక్కలు నిలబడుతూ భయంకరమైన అరుపులతో ప్రజలను ఉక్కిరిబిక్కిరికి లోను చేస్తున్నాయి. ప్రజలు ఆసుపత్రుల పాలు అవుతుండడంతో వైద్య ఖర్చులు భరించలేక పడరాని పాట్లు పడుతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ అధికారులు ఈ కుక్కల స్వైర విహారానికి అడ్డుకట్ట వేయడం లేదని, దీంతో కుక్కకాటు భారిన పడాల్సి వస్తుందని పుణ్యక్షేత్ర వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పరిష్కారం చూపాలని లేదంటే ప్రజల ప్రాణాలు హరీ అనే లేకపోలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.


## ఘనంగా మొహరం వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా మొహరం వేడుకలు బుధవారం ఘనంగానిర్వహించారు. త్యాగానికి ప్రతీక అయిన ఈ పండుగను ముస్లీంలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో పేరీలను ప్రధాన వీధులలో ఊరేగించి అనంతరం పాత గొమ్మూరు వద్ద ఉన్న దర్గా వరకు ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు. బూర్గంపహాడ్ నుంచి ఊరేగింపుగా పీరీలను పాత గొమ్మూరు దర్గా వద్ద రెండు గ్రామాలకు సంబంధించిన పీరీలను ఆలింగణం చేసుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గ్రామస్తులు హాజరయ్యారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## నిఘా నేత్రాలను అమర్చుకోవాలి

భూపాలపల్లి, జూలై17, ప్రభాతవార్త



కాలనీ వాసులు నేరాల నియంత్రణకు ముందస్తుగా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని సుభాస్‌కాలనీలో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగా సీఐ నరేష్‌కుమార్, స్థానిక కౌన్సిలర్ ముంజాల మురళీధర్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కాలనీ వాసుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం, దొంగతనాల నివారణ కోసం కాలనీలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, జూలై17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో బుధవారం ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్ ఆద్వర్యంలో జూలై 26, 27, 28 తేదీలలో హైదరాబాద్ ఎల్‌బినగర్ కేబిఆర్ కన్వేన్షన్ హాల్ నందు జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్‌లో ఫోటో గ్రాఫర్స్‌కు నూతన టెక్నాలజీని అందించటంలో తోడ్పాటును అందిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న కుటుంబ భరోసా పథకం గురించి తెలుసుకొని ఇది ఎంతో అద్బుతమైన కార్యక్రమం అని కొనియాడారు. జిల్లా అద్యక్షుడు ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల శ్రీనివాస్, ఉపాద్యక్షులు గోపరాజు రాజు, మండల అద్యక్షులు మాదాసి సతీష్, ప్రధాన కార్యదర్శి కార్యూరి సతీష్, ఎండి పాషా, తోట శ్రీనివాస్, రడపాక రమేష్, కొండు మల్లేష్, పూర్ణచందర్, బోయిన ప్రసాద్, సోనాసింగ్ తదితరులు పాల్గోన్నారు.

## రుణమాఫీ ఆరంభంతో రైతులు సంబరాలు చేసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్**

భూపాలపల్లి రూరల్, జూలై 17, ప్రభాతవార్త



రైతులు రుణమాఫీ చేస్తున్నమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని రైతులంతా సంబరాలు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..లక్షతో ప్రారంభమై క్రమక్రమేనా ఆగస్టు 15వ తేది వరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరూ ఆయా రైతు వేదికల్లో సంబరాలు జరుపుకోవాలని రవీందర్ కోరారు. అలాగే సీఎం రేవంతన రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో సమన్వయమై కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలి

బయ్యారం,జూలై17,ప్రభాతవార్త




పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి రోజు కూలీలకు రూ.600 ఇవ్వాలంటూ తెలంగాన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద రాజన్న, అలువాల వీరయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో కూలీరేట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ రావడంతో పనులు దొరుకక వ్యవసాయ కూలీలు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. విద్య, వైద్యం ఖర్చులు బారంగా మారాయన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామాల్లో చాటింపువో విస్తృత ప్రచారం నిర్వహించి కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు మోహన్, మారయ్య, వెంకటమ్మ, పుష్ప, సుగుణ, సావిత్రి పాల్గొన్నారు.

## నేటి నుండి రైతురుణమాఫీ అమలు

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి**

బయ్యారం,జూలై17,ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి రైతు రుణమాఫీ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని కాంగ్రెస్ బయ్యారం పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ రుణమాఫీ పక్కదారి పట్టకుండా రైతుల ఖాతాల్లో జమ అయ్యేవిధంగా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నిరక్ష్యరాసులైన గిరిజన, గిరిజనేతర రైతులకు సాగుభూములకు పట్టాపుస్తకాలు లేవని వారికి కూడా పంట రుణమాఫీ వర్తింపజేసే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇంతటి మంచి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బయ్యారం పట్టణ కాంగ్రెస్ నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## ఎస్పిని కలసిన ఆర్.ఐ టి.నాగేశ్వర్‌రావు

మహబూబాబాద్,జూలై17,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వచ్చిన ఆర్.ఐ టి.నాగేశ్వర్‌రావు బుధవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. గతంలో గ్రేహౌండ్స్‌లో పనిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అటాచ్‌మెంట్‌లో వెళ్లి విదులు నిర్వహించారు. కాగా బదిలీలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంకు వచ్చారు.

## ఆపద్బాంధువుడులా ఆదుకుంటున్న కోడూరు శివకుమార్

బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :

ఆపద్బాంధువుడులా కొన్నె గ్రామస్తులను కోడూరు శివకుమార్‌గౌడ్ ఆదుకుంటున్నాడని గ్రామస్తులు తెలిపారు. మండలంలోని కొన్నె గ్రామంలో బండారు అజయ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి అంత్యక్రియలకు గాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో భద్రయ్య, శ్రీకాంత్, కురాము కనకయ్య, పాశికంటి శ్రీశైలం, కుందారపు దశరథ, ఎండి.ఇమ్రాన్, పసుల రమేష్, యం.బాలస్వామి, నగేష్, తేలు వెంకటేశ్, అంబాల అంజయ్య, దాసారం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యే కనకయ్య స్పందించాలి

**-జిల్లా అధికారుల సూచనలమేరకు దీక్షవిరమణ**

గార్ల, జులై17 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో పూర్తిస్థాయి వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించి సమస్యలను పరిష్కరించాలని అందుకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరంకనకయ్య తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐద్వ జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని కోరుతు ఐద్వ మండలకమిటి ఆద్వర్యంలో చేపట్టిన నిరహారదీక్ష బుధవారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఆమే దీక్షశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి మద్దతు తెలుపుతూ ఆమే అన్ని సౌకర్యాలతో నిర్మించిన 30పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యసిబ్బంది లేకపోవడంతో రోగులు అనేక అవస్థలు పడుతు న్నారన్నారు. రాత్రివేళలో అత్యవసర వైద్యం నిమిత్తం ఆసుపత్రిలో వైద్యులు లేక ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు అనేకం ఉన్నా జిల్లా అధికారులు స్పందించకపోవడం మరిదారుణం అన్నారు. గతమూడు రోజులుగా నిరహారదీక్షలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కనీసం దీక్షాశిభిరాన్ని సందర్శించి డిమాండ్లను తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం బదిలీల పక్రీయ జరుగుతుందని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జిల్లా వైద్యాధికారుల సూచనల మేరకు నిరహారదీక్షలను విరమించడం జరుగుతుందని, బదిలీల పక్రీయ అనంతరం ఆసుపత్రిలో వైద్యసిబ్బందిని నియమించకపోతే దశలవారిగా ఆంధోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఆసుపత్రి సమస్యలపై గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు ఆమే తెలిపారు. తొలుత ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని కోరుతు దీక్షశిభిరం నుండి ప్రధాన వీధుల గుండా ప్రధర్శన ర్యాలీ నిర్వహించారు. ప్రధర్శనరాలీలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఈకార్యక్రమంలో ఐద్వ జిల్లా, మండల అద్యక్షులు కందునూరి కవిత, అలవాల సత్యవతి, మండల అద్యక్షురాలు మల్లెల నాగమణి, నాయకులు రమా, సిహెచ్ మౌనిక, మాజీఎంపిటిసి వంగూరి పద్మ, లక్ష్మీ, సక్కి, బుజ్జి, ఈశ్వరమ్మ, నాగమణి, సుజాత, నీలమ్మ, ఝాన్సి, కోమల, వాణి, వెంకటరమణ, తదితరులున్నారు.

## చిల్పూర్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్‌రావు

చిల్పూర్, జూలై 17 ప్రభాతవార్త :

చిల్పూరు మండలకేంద్రంలో ఉన్న శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన శాశ్వత ధాత మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని తెలుపుతూ శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దీవెనలు అందరికి ఉండాలని శుభాకాంక్షలు తెలియచేశారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## గుంత నిండు ప్రాణాన్ని బలిగొంది

మరిపెడ,జూలై17,ప్రభాతవార్త



ఖమ్మం-వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న గుంత ఒక నిండు ప్రాణాన్ని బలికొనగా అతని కమారునికి గాయాలైన సంఘటన మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వీరారం గ్రామానికి చెందిన తాళ్ల శ్రీనివాస్ తన కుమారుడితో కలసి ఖమ్మం ఆసుపత్రికి టివిఎస్ ఎక్సెల్‌పై వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మరిపెడ మున్సిపాలిటి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలో బైక్ పడడంతో తండ్రి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా కుమారునికి తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రున్ని 108వాహనంలో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. మృతునికి బార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మరిపెడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. హైవేపై ఉన్న గుంత కారణంగానే శ్రీనివాస్ మృతిచెందాడని బంధువులు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆందోళనకారులను శాంతింపజేసి ఆందోళనను విరమింపజేశారు.

## అరుదైన స్థానం సంపాదించిన గిరిజన బిడ్డ

**-6270మీటర్ల ఎత్తులో యశ్వంత్**

మరిపెడ,జూలై17,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం భూక్యతండా గ్రామపంచాయతీకి చెందిన భూక్య జ్యోతి-రామ్మూర్తి దంపతుల కుమారుడు భూక్య యశ్వంత్ మంగళవారం భారత యూనియన్ భూభాగం లడక్‌లోని మౌంట్‌కాంగ్ యాట్స్-2 పర్వతం (6270)మీటర్ల ఎత్తుపై జాతీయ జెండా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రాన్ని ప్రదర్శించాడు. పర్వతారోహకుడు యశ్వంత్ గతంలో ఎన్నో పర్వతాలను అదిరోహించాడు. పర్వత శిఖరాగ్రం చేరుకోవడానికి 8రోజులు పట్టినట్లు తెలిపారు. ఎవరెస్ట్ పర్వత శిఖరం అదిరోహించడమే తన లక్ష్యం అన్నారు. దీంతో మండలంతో పాటు తండావాసులు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఘనంగా తొలిఏకాదశి వేడుకలు

కురవి,జూలై17,ప్రభాతవార్త

తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రకళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఏటి నుండి కొత్తనీళ్లను తీసుకొచ్చి స్వామివారికి శాస్రోక్తంగా వేదమంత్రాల నడుమ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని భక్తుల దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, శివుడు, విజయకుమార్ శర్మ, పుణ్యమూర్తి, తేజశర్మ, విజయ్, వేదపండితులు శ్రీకాంత్, బాలకృష్ణ, సిబ్బంది రవి, భక్తులు పాల్గొన్నారు. కాగా ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వారందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆమె వెంట ఐలి నరహరి, సూరయ్య, నెహ్రునాయక్, శ్రీను, వినోద్, భద్రు, కిషన్‌నాయక్, కల్లెపు శ్రీను, అర్జున్, వీరన్న, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## స్వయం ఉపాధిలో రాణించాలి

నర్సింహులపేట,జూలై 17, ప్రభాతవార్త



యువత స్వయం ఉపాధిలో రాణించాలని మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలసాని దామోదర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనర్సింహ కిరాణం షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆదారపడకుండా,వ్యాపార,వాణిజ్య రంగాల్లో రాణించాలని షాపు నిర్వాహకులు దూరు ఉపేందర్ అభినందించారు. మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న,రమేష్,గుండాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగ

ఇనుగుర్తి,జూలై 17, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తి శ్రద్దలతో పీర్ల పండుగను నిర్వహించుకున్నారు.మెక్కులున్న భక్తులు తమతమ ఇండ్లముందుకు వచ్చిన పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం పీర్ల పండుగను పురష్కరించుకుని పీర్లకు కర్భల,మట్కీలు సమర్పించి చావడిముందు ఏర్పాటు చేసిన గుండాన్ని పూడ్చి నిమజ్జనంతో ముగింపు పలికారు. నిర్వాహాకులు హుస్సేన్‌పాష, రహీం, ఇమామ్, ఖాజా, వజీర్,మహాబూబ్‌పాష,బాలాజీ నాయక్,బొలగాని యాకన్న, గుండాల దర్గయ్య,శోభన్,మునిగంటి రాజు, శ్రీను, లచ్చునాయక్, వెంకన్న,ఉషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు

నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో వాహనాల తనిఖీలు పోలీసులు నిర్వహించారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తి తనిఖీలు నిర్వహించారు. బయోమెట్రిక్‌తో పాటు నేరస్తుల గుర్తింపు,సరైన వాహన పత్రాల పరిశీలన, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు.ప్రతి ఒక్క వాహన దారులు సరైన పత్రాలు,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని సిఐ రమణమూర్తి తెలిపారు.ఈ తనిఖీల్లో సిఐతో పాటు పోలీస్ ఇబ్బంది పాల్గొన్నారు.

## కేయూ పాలకమండలి సభ్యుడు డా.చిర్ర రాజుకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 17 ప్రభాతవార్త :

కేయూ పాలకమండలి సభ్యులుగా నియమింపబడ్డ తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చిర్రా రాజుగౌడ్‌కు బుధవారం కేయూ ఫస్ట్‌గేట్ ఎదురుగా కాకతీయ యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ (ఆకుట్) ప్రధానకార్యదర్శి అసోసియేట్ ప్రొఫెసర్ ఇస్తారి శాలువా బోకేతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం కేయూ అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్, కేయూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉమాశంకర్, కోశాధికారి శివకుమార్, పార్ట్‌టైం అధ్యాపకులు డాక్టర్ భిక్షపతి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం నాయకులు అన్వర్‌పాషా తదితరులు చిర్ర రాజుగౌడ్‌ను సన్మానించారు.

## వంతెన లేక ప్రజలు ఇబ్బందులు

దుగ్గొండి, జులై 17, ప్రభాతవార్త



వంతెన నిర్మాణ పనులు చేపట్టి గ్రామ ప్రజలను ఆదుకోవాలని మాజీ తాజా ఉపసర్పంచ్ ఇటుకాల నగేష్ అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మైసంపల్లి నీరుకుల్ల మధ్యగల వాగుపై వంతెన లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైసంపల్లి గ్రామ ప్రజలకు సుమారు 150 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వాగు దాటి రైతులు వెళ్లి సాగు భూమి చేసుకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షం బాగా కురిస్తే వాగు ఎప్పుడు పొంగుతుందో ఎప్పుడు తగ్గుతుందో తెలువక రైతులు వ్యవసాయ కూలీలు, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ వ్యవసాయ పని చేయడం జరుగుతుందన్నారు. వెంటనే రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రాజేశ్వర్‌రావు, మాజీ వార్డు మెంబర్ కొనకటి పోశాలు, నాయకులు చెన్న బస్వరాజు, రాజు, ఈద విజేందర్, కోతి విష్ణు, రాజు, నగేష్, బోయిని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

**-ఎస్ఐ గూడ అరుణ్**

చెన్నారావుపేట, జులై 17, ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గూడా అరుణ్ అన్నారు. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి ముగ్ధంపురం సమీపంలో బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలను ఆపి అందుకు సంబందించిన వివిధ పత్రాలు ఉన్నాయా లేవో అని పరిశీలించారు. అలాగే పలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నూతన చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా వారిపై చర్యలు ఉంటాయన్నారు. అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం మంచిది కాదన్నారు. ప్రతి ఒక్కరు ప్రమాదాలు నివారణకు సహకరించాలన్నారు. ఇతనికిలో హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో తొలిఏకాదశి

పరకాల, జులై 17, ప్రభాతవార్త

ఏడాదిలో వచ్చే 24 ఏకాదశుల్లో ఆషాడ, శుద్ద ఏకాదశిని తొలి ఏకాదశిగా పిలుస్తారు. దీనినే శయనేకాదశి అని, హరివాసరమని, పేలాల పండుగని పిలుస్తారు. బుదవారం తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూర్, దామెర, పరకాల నడికూడ మండలాల్లోని శైవక్షేత్రాలు, భక్తులతో మారుమ్రోగిపోయాయి. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. తొలి ఏకాదశి నాడు ఉపవాసం ఉండి, ఆ రాత్రంతా జాగరణ చేయాలి. రాత్రివేళ విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం, విష్ణుసహస్రనామ పారాయాణం చేయాలి. మరుసటి రోజు ద్వాదశి రోజున దగ్గరలో ఉన్న దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి నాడు ఆవులను పూజించాలి అని వేదాంతులు తెలుపుతున్నారు.



# తొర్రూరు వార్త

## ఉగ్గంపల్లిలో వైభవంగా పీరిల పండుగ

చిన్నగూడూరు,జూలై17,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో బుధవారం గ్రామస్థులు పీరిల పండుగను ఘనంగా నిర్వహించారు. మోహారం పండుగను పురస్కరించుకొని పీరిలను దట్టిలతో అలంకరించారు. గ్రామ యువకులు పీరిలను ఎత్తుకొని ఉత్సాహంగా గ్రామ వీదుల్లో ఊరేగించారు. పీరిల గుండం వద్ద అసైదులా అంటూ లయబద్ధకంగా గ్రామస్థులు చిన్నాపెద్దా తేడాలేకుండా నృత్యాలు చేశారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామాలలో పీరిల పండుగ కనుమరుగు అవుతున్న నేపథ్యంలో ఉగ్గంపల్లి గ్రామంలో పీరిల పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమరవెల్లి, మల్లేశం, గంగరాజు, సత్యనారాయణ, యాకుబ్‌పాషా, యూసఫ్‌పాషా, వెంకన్న, ఉప్పలయ్య, పోలసింగ్, ముజువార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలుపుకున్న ప్రభుత్వం

నర్సింహులపేట,జూలై 17, ప్రభాతవార్త



కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులరు రూ.2లక్షలు రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని హామీ ఇచ్చిన నేపద్యంలో అన్నమాట ప్రకారం కాంగ్రేస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుంటుందని మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...ఎన్నికల హామీలకు కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు 6గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని వీటిలో ఇప్పటికే ఉచిత బస్సు,ఉచిత విద్యుత్,రూ.5వందలకే గ్యాసు,ప్రస్తుతం రూ.2లక్షలు రుణమాఫీ చేసిందని,త్వరలో మిగితా పథకాలను అమలు చేయబోతుందన్నారు.ఏక కాలంలో రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు రైతు వేదికల్లో రుణమాఫీ సంబురాలు

నెల్లికుదురు/నలనర్సింహులపేట,జూలై 17, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం రైతులకు రుణమాఫీని నేడు లాంచనంగా సాయిత్రం 3గంటలకు ప్రారంబించనున్నందున మండలంలోని రైతు వేదిక కార్యాలయాల్లో నిర్వహించే రుణమాఫీ సంబురాలకు అధిక సంఖ్యలో రైతులు హాజరై విజయవంతం చేయాలని నెల్లికుదురు,నర్సింహులపేట మండలాల వ్యవసాయ అధికారులు నెలకూర్తి రవీందర్‌రెడ్డి,రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులకు రుణమాఫీ కార్యక్రమాన్ని రైతు వేధికల్లో ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఖాతాల్లో నేరుగా జమచేయడం జరుగుతుందన్నారు.

## గిరిజన వ్యక్తి అదృశ్యం

చెన్నారావుపేట, జులై 17, ప్రభాతవార్త



మండలంలోని టేకులకుంటతండాకు చెందిన బానోతు రాంచందర్ అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ గూడ అరుణ్‌తెలిపారు. సదరు వ్యక్తి ప్లాస్టిక్ సామాన్లు, ఇతర వస్తువులు సేకరిస్తూ అమ్ముతాడన్నారు. కాగా ఈ నెల 15న ఉదయమే బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. పలు చోట్ల వెతికినా ఆచూకి లభించలేదన్నారు. అతని భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

## హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి

*వరంగల్ క్రైమ్, జులై 17, ప్రభాత వార్త :*

తాను గంజాయికి అలవాటు పడి జల్సాల కోసం యువతకు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని సుబేదారి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుడి నుండి సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయల విలువ గల ఆరు కిలోల గంజాయి, ద్విచక్ర వాహనంని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి బుధవారం హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్లో హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ కాజీపేట విష్ణుపురికి చెందిన ప్రాన్సియా ఆడం అనే వ్యక్తి కారు డ్రైవర్‌గా పని చేస్తూనే గంజాయికి అలవాటు పడటంతో నిందితుడు గంజాయికి వున్న విలువను గుర్తించి తాను కూడా గంజాయి అమ్మి సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం నిందితుడు గతంలో భద్రాచలంలో పరిచయం అయిన హుస్సేన్ అనే వ్యక్తి ద్వారా ఒడిషా నుండి గంజాయిని తెప్పించుకొని ప్రాన్సియ ట్రై సిటీ పరిధిలో గంజాయి అవసరమైన వ్యక్తులకు ఎక్కువ ధరకు విక్రయించే వాడు ఇదే రీతిలో బుధవారం ఉదయం హంటర్ రోడ్డులోని కోడెం ఫంక్షన్ హాల్ వద్ద సుబేదారి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా కనిపించిన నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడి వద్ద గంజాయి గుర్తించిన పోలీసులు నిందితుడిని



పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. యువత మత్తు పదార్ధాలకు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గంజాయి విక్రయదారుణ్ణి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సుబేదారి ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్.ఐ. గాలిబ్‌తో ఇతర పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రాజయ్య, కానిస్టేబుల్ సత్యనారాయణ, ఆలీ, ప్రభాకర్ లను ఏసీపీ దేవేందర్ రెడ్డి అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## దాతలను సన్మానించిన కోదండ రామాలయ కమిటీ

*గంగారం, జూలై 17, ప్రభాతవార్త*



మండలంలోని కోమట్ల గూడెం కోదండ ం ామాలయానికి విరాళ ాలంది ంచిన వారిని ఆ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన ంగా సన్మానించారు. కొండ ారు ప్రకాష్, సంతోష్ సోదరులు తమ తండ్రి జ్ఞాపకార్థం రామాలయానికి ఎలక్ట్రికల్ ఢమరుకం బహు కరిం చగా పయనీర్ కంపెనీకి చెందిన ఉద్యోగి వినయ్‌కుమార్ కోదండరామ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ నిర్వహణ కొరకు రూ.30వేలు నగదును విరాళంగా అందజేసారు. ఆలయ కమిటీ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, సురేష్, గ్రామ పెద్దలు సమ్మయ్య, లక్ష్మయ్య, రవి, వెంకన్న, ముత్తయ్య, కమిటి సభ్యులు, పూజారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

*రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :*

జీవితంపై విరక్తిచెంది ఓ మహిళ పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రఘునాథపల్లి మండలకేంద్రంలో బుధవారం సాయంత్రం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రఘునాథపల్లి గ్రామానికి చెందిన కూరాకుల లక్ష్మయ్య-రేణుక దంపతుల కుమార్తె కావ్య(24)కు నమిలిగొండకు చెందిన వ్యక్తితో మూడేళ్ల క్రితం వివ ాహం కాగా వారి కాపురం సజ ావుగా సాగింది. కొంతకాలం తర ంవాత భార్యాభర్తల మధ్య బేద ాభిప్రాయాలు రావడంతో దంపతుల మధ్య గొడవకు దారి తీసింది. దీంతో ఆమె తన పుట్టింటికి వచ్చేసిందని, అప్పటినుంచి తన పుట్టింటి వద్దనే ఉంటున్న కావ్య తన భర్తపై కోర్టులో సైతం కేసు వేసినట్లు తెలిసింది. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెందిన కావ్య బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన తల్లిదండ్రులు ప్రైవేటు వాహనంలో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతిచెందినట్లు తెలిపారు. కాగా, ఈసంఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందనట్టు తెలిసింది.



## జంపన్నవాగులో ఆటో బోల్తా

**ప్రయాణిలతో పస్ర నుండి పడిగాపురం వెళ్తున్న ఆటో**

**కుండపోత వర్షంతో ఉధృతంగా ప్రవహిస్తున్న జంపన్నవాగు**

**వాగులో మునిగి ఆటోను కాపాడిన గ్రామస్తులు**

**ప్రాణాలతో బయట పడిన ఆటోలో ప్రయాణికులు**

**జిల్లాలో కలకలం రేపి ఆటో బోల్తా దుర్గటన**

*తాడ్వాయి, జూలై 17, ప్రభాతవార్త:*



ప్రయాణికులతో పస్ర నుండి పడిగాపురం వెళ్తున్న ఆటో జపన్నవాగు వద్దకు రాగానే ఆదుపు తప్పి బోల్తా పడిన దుర్గటర కలకలం రేపింది. మేడారం, నార్లపూరం, ఊరట్టం ఏరియాల్లో కుండపోత వర్షం కురిసింది. పడిగాపురం, వెలుబాక గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకులు, జ్వరాలు



ప్రబలిన రోగులు వైద్యం కోసం పస్రకు వెళ్లారు పనులు ముగించుకొని ఆటోలు బయలుదేరారు. వర్షం కురవడం తగ్గడంతో వారు వరదతో ఉదృతంగా ప్రవహిస్తుంది. ఏమీ కాదని ప్రయాణికులు అనడంతో ఆటోను డ్రైవర్ నడుపుతుండగా, ఆటో మధ్యలోకి వెళ్లకానే వరద ఉధృతి పెరిగింది. దీంతో ఆటో బోల్తా పడింది. ప్రయాణికులు ఆరుపులు, కేకలు వేయడంతో ఇది గమనించిన మరి కొందరు గ్రామస్తులు వాగు వద్దకు చేరుకున్నారు. వాగులోకి దిగి తాళ్ల సహాయంతో ఆటోను బయటకు తీశారు. త్వరగా ఆటో బయటకు రావడంతో ఆటోలోని ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఆప్పటికే నార్లపురం కార్యదర్శి ధర్మేందర్, కారోబార్ సత్యవతి మరికొందరు గ్రామస్తులు వాగు వద్దకు వెళ్లవద్దని భారికేడ్‌లు ఏర్పాటు చేయగా, అయినప్పటికీ వాగు దాటాలని ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. ఊరట్టం, కొత్తూరు క్యాజ్‌వేలలో జంపన్నవాగు ప్రవాహం పెరిగింది. అందు చేత సమీప గ్రామాల ప్రజలు, యువకులు ఆటోల్లో వాగు దాటవద్దని హెచ్చరించారు. ఆటో బోల్తా పడిన దుర్గటన జిల్లాలోనే కలకలం రేపింది. జిల్లా పాలన అధికారులను ఈ సంఘటన కలవరపరిచింది.

## కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మ హత్య

*వరంగల్ క్రైమ్, జులై 17, ప్రభాతవార్త :*



కడుపునొప్పి భరించలేక ఇంటరీ ్మడియట్ చదువుతున్న విద్యార్థి నందని బుధవారం ఉదయం ఆత్మ హత్య చేసుకుంది. వరంగల్ జిల్లాలోని మావ ఖనూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయినవోలు ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ఇంట ర్మీడియట్ చదువుతున్న నందిని గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడ ంతుందని తల్లిదండ్రులు హాస్పి టల్లో చూపించగా ప్రస్తుతం మందులు వాడుతుందని అయినా అనారోగ్యం తగ్గకపోవడంతో బుధవారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. నందిని తల్లిదండ్రుల వాగ్దేవి కళాశాలలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఆపద్బాంధవుడు ఆలకుంట రమేష్

**హైవేపై రెండు బైక్‌లు ఢీ కొన్న దుర్ఘటన**

**మేడారంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ మృతి**

**దిగ్భ్రాంతి వ్యక్తం తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు**

**రమేష్ మృతి తీరని లోటు మంత్రి సీతక్క**

*తాడ్వాయి, జూలై 17, ప్రభాతవార్త:*

నిత్యవసర పనుల కోసం మేడారం పక్కనేగల రెడ్డిగూడెంకు చెందిన ఆలకుంట రమేష్ బైక్‌పై ములుగువెళ్లి కిరాణా షాపులో పని ముగించుకొని ఇంటికి వచ్చేందుకు బయలుదేరాడు. పూలములపు వద్ద ఎదురుగా వస్తున్న మోటర్ బైక్‌లు వేగంగా వస్తూ రమేష్ బైక్‌ను ఢీ కొట్టింది. గాయాలు తీవ్రంగా కావడంతో స్పృహ కోల్పోయిన రమేష్ అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. ఈ సంఘటన చూసిన ప్రయానికులు వెంటనే సమీపంలోని ములుగు ఆస్పత్రికి తలించారు. అప్పటికే గాయాలు తీవ్రం కావడంతో విషమించిందని వైద్యులు తెలపడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించారు. వైద్య పరీక్షలు జరుగుతుండా రమేష్ మృతి చెందారు. ఇతనికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఆబాది జమ్మికుంటలో అంగరంగ వైభవంగా భీరప్ప బోనాలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గొల్ల కురుమ కులస్తులు తమ ఆరాధ్య కుల దైవమైన భీరప్ప దేవునికి డప్పుచప్పుళ్ళతో నృత్యాలు చేస్తూ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నెత్తిన బోనాలను ఎత్తుకోని దేవాలయంలో సమర్పించారు. అనంతరం భీరప్ప దేవాలయ ఆవరణలో కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ గొల్ల కురుమ కులస్థులు, కుల పెద్ద మనుషులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో లక్ష రుణమాఫీ పొందు లబ్దిదారులు 22061

మొదటి పేజీ తరువాయి



గురువారం లక్ష రూపాయల వరకు మొదటి విడతలో రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో వరంగల్ జిల్లాలోని 13 మండలాల రైతు వేదికల వద్ద 18వ తేదీన సాయంత్రం 4 గంటలలోపు రైతుల రుణ ఖాతాల్లో సొమ్ము జమ చేస్తూ అదే రోజు రైతు వేదికల్లో సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో రైతు రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ ఖిలా వరంగల్ మండలంలోని బొల్లికుంట రైతు వేదికలో పాల్గొంటారని, నర్సంపేట రైతు వేదిక వద్ద శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట రైతు వేదికలో శాసనసభ్యులు కెఆర్ నాగరాజు పాల్గొంటారని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణం గల 22 వేల 61 మంది లబ్ధిదారులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. చెన్నారావుపేట మండలంలో 1296 మంది రైతులు, దుగ్గొండి మండలంలో 1900, గీసుకొండ మండలంలో 1387, ఖానాపూర్ మండలంలో 1297, ఖిలా వరంగల్ మండలంలో 345, వరంగల్ మండలంలో 73, నర్సంపేట మండలంలో 2049, నెక్కొండ మండలంలో 2648, పర్వతగిరి మండలంలో 2550, రాయపర్తి మండలంలో 2909, సంగం మండలంలో 1957, వర్ధన్నపేట మండలంలో 1831 మంది లబ్ధిదారులు ఉన్నారని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారుల వివరాల సమాచారం సంబంధిత ప్రజా ప్రతినిధులకు, రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు. నిధులు పక్కదారి పట్టకుండా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాలో జమ చేసుకుంటే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# ఆపద్బాంధవుడైన అప్పయ్య

మొదటి పేజీ తరువాయి

మండల పరిధిలోని గుట్టలపై ఉన్న పెనుగోలు గ్రామానికి ములుగు జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య కాలినడనక వెళ్లి వైద్యం అందించారు. మండల కేంద్రం నుండి 20 కి.మీటర్ల దూరంలో గుట్టలపై ఉన్న పెనుగోలు గ్రామానికి వెళ్లాలంటే సుమారు 16 కి. మీటర్లు నడిచి వెళ్లాలి. మంగళవారం వాజేడు మెడికల్ ఆఫీసర్ మహేందర్‌తో కాలిసి డిఎంఅండ్‌హెచ్ఓ గుట్టలపైకి వెళ్లి అక్కడ రాత్రి బస చేసి బుధవారం గ్రామంలోని 11 గృహాలను సందర్శించి వారికి వైద్యమందించారు.







వర్షాకాలంలో సంభవించే కీటకజనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా పెనుగోలు గ్రామంలో వర్షం వస్తున్నప్పటికీ అతి కష్టంమీద అక్కడికి చేరుకొని వారికి వైద్య సేవలు అందించడం పట్ల డిఎం అండ్ హెచ్ఓ సేవలను కొనియాడారు. గ్రామంలో ఉన్న కుటుంబాల్లో అందరికీ మలేరియా పరీక్షలు నిర్వహించగా, ఇద్దరికి పాజిటివ్ వచ్చినట్లు వారికి ట్రీట్మెంట్ ప్రోటోకాల్ ప్రకారం మలేరియా టాబ్లెట్‌లను మొదటి డోస్‌లో అందజదేసి మిగతా రెండు డోస్‌లను వారికి అందజేశారు. లార్వా పెరుగుదలను గ్రామస్తులకు చూపించి నీరు నిల్వ ఉంచకుండా చూడాలని, మూడు రోజుల కంటే నిల్వ ఉంటే వాటిని పారబోయాలని వారికి సూచించారు. గ్రామంలోని అన్ని కుటుంబాలకు దోమ తెరలు అందజేసి వాటిని వినియోగించుకునే తీరును స్వయంగా డిఎంఅండ్ హెచ్‌వో వారికి తెలిపారు. ఆయన తన సొంత ఖర్చులతో గ్రామంలోని 11 కుటుంబాలకు నిత్యవసర ఖర్చులైన నూనె, కందిపప్పు, పెసరపుప్పు, స్నానాలకు సబ్బులు, కొబ్బరినూను, ఉప్పు, చింతపండు, పసుపు, కారం, వారికి అందజేశారు. తిరుగు ప్రయాణంలో చిలక ముక్కు దారి ద్వారా రావడం మార్గ మద్యంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వైద్య సిబ్బంది ఇబ్బందులకు గురైయ్యారు. పెనుగోలు గ్రామం నుండి సహాయకులుగా వచ్చిన వారు దారిని చూపడంతో బుధవారం సాయంత్రానికి వాజేడు చేరుకున్నారు.

# ఆదివాసుల ఆత్మ బంధువు సీతక్క

## ప్రజా భవన్‌లో పుస్తకావిష్కరణ చేసిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా.సీతక్క

*ములుగు, జూలై 17, ప్రభాతవార్త :*



యువ సాహిత్య రత్న, ప్రముఖ సామాజిక రచయిత కడియాల సురేష్ కుమార్ రచించిన ఆదివాసుల ఆత్మ బంధువు సీతక్క పుస్తకాన్ని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ప్రజా భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తన జీవిత చరిత్ర పుస్తకం రాసిన రచయిత సురేష్ కుమార్ అభినందనీయుడని అన్నారు. స్వశక్తితో ఎదిగిన ములుగు ప్రాంత వాసి సురేష్ మంచి రచయితగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. సీతక్క జీవితం, ఉద్యమం, పోరాటాల గురించి అనేక వివరాలు సేకరించి పుస్తకంలో పొందు పరిచారు. ఈ పుస్తకానికి లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు డా. జయ ప్రకాశ్ నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీమ్ మరియు మాజీ బీసీ కమీషన్ ఛైర్మన్ బిఎస్ రాములు ముందు మాట రాశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు మాహియా రాజ్, సుష్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## షరతుల్లేకుండా

# రుణమాఫీ అమలు చేయాలి

### -ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

*కురవి,జూలై17,ప్రభాతవార్త*



ఎలాంటి షరతుల్లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకొని ఇంటికి ఇచ్చిన కురవి మండల బిఆర్ఎస్ నాయకులు బాదె నాగన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబరాలు చేసుకునే ముందు రైతులందరికి సహాయం అందేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు రైతుబంధు ఇవ్వాలనే విషయాన్ని మరిచిపోయారన్నారు. అమలుకాని హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రభుత్వం వేసే కమిషన్‌లు కక్షసాదింపుల కోసమే అని సుప్రింకోర్టు తీర్పు రేవంత్‌రెడ్డికి చెంపపెట్టులాంటిదన్నారు. ఆమె వెంట మండలపార్టీ నాయకులు ఉన్నారు.

# పల్లెల్లో రుణమాఫి పండుగ

మొదటి పేజీ తరువాయి

ఓరుగల్లు వేదికగా రైతు భరోసా భారీబహిరంగ సభలో అన్నదాతలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది, ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కర్షకుల కన్నీళ్లు తుడువడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ శాసన సభ ఎన్నికల ముందు చారిత్రాత్మకమైన ఓరుగల్లు వేదికగా రైతు భరోసా భారీ బహిరంగ సభలో అన్నదాతలకు ఏకకాలంలో రూ. 2లక్షల పంట రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మాట తప్పని, మడుమ తిప్పని నేతగా నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన దానిని స్ఫూర్తిగా తీసుకున్న నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి స్వర్గీయ వైయస్ఆర్‌ను ఆదర్శంగా తీసుకొని మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర రైతాంగం, రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా నేడు రైతుల ఖాతాల్లోకి లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులు జమ కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి పంట రుణమాఫీ రూపాయలు లక్ష జమకానున్నాయి. సాయంత్రం 4గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి మండల కేంద్రాలలో రైతు వేదిక భవనాల్లో దృశ్యశ్రావణం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రదర్శించే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 31వేల కోట్ల రూపాయల అదనపు భారం ప్రభుత్వం మీద పడినప్పటికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర యంత్రాంగం ఇటీవలనే నిర్ణయం తీసుకొని మార్గదర్శకాలు జారీ చేసిన విషయం విధీతమే కొంత రైతుల్లో అయోమయం ఉన్నప్పటికి రేషన్ కార్డులు లేని వారికి సైతం రైతు పట్టాపాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు 2018 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ మధ్య తీసుకున్న రుణాలను మొత్తం మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయి కేంద్రాలలో నేటి నుండి మూడు రోజుల పాటు పంట రుణమాఫీ పడుగ సంబురాలు జరుపాలని సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులకు ఎమ్మెల్యేలకు, పార్టీ నేతలకు బుదవారం పిలుపునిచ్చారు. కాగా తెలంగాణ రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలలో రుణమాఫీ సంబరాలు జరుపాలని పార్టీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు అన్నదాతలతో సమావేశాలు నిర్వహించి రుణమాఫీ ప్రాధాన్యతను వివరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరు గ్యాంటీల అమలుతో పాటు రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు విషయాలను రైతులకు వివరించనున్నారు. కాగా మరో లక్ష రూపాయలు రుణమాఫీని ఆగస్టు 15లోపు రెండో విడుతగా నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం 7లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ఉన్నప్పటికి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణం మొత్తాన్ని సర్దుబాటు చేసి మాఫీ చేస్తుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రైతులు ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు. త్వరలో జరుగబోయే స్థానిక పోరులో పార్టీని గెలుపించుకోవడానికి ఈ ఆరు గ్యారంటీల అమలును గడుప గడుపకు తీసుకెళ్లే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రణాళికలు రచిస్తున్నారు.



**-పల్లెల్లో పండుగ వాతావరణం....**

తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఆందోళనలో ఉన్న నేపథ్యంలో 2లక్షల రుణమాఫీ అవుతుండటంతో ప్రతి పల్లెలోని అన్నదాతలు సంబరాలు జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. దీంతో అటు కాంగ్రెస్ శ్రేణులు ఇటు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా రైతులు మూడు రోజులు గ్రామ, మండల, నియోజకవర్గ కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో రైతు వేదికల సాక్షిగా గ్రామ చావడీలలో శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకకర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, ఆయా జిల్లాల మంత్రుల ఎమ్మెల్యేల ఫ్లెక్సీలతో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయనున్నారు.